RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:229 హైదరాబాద్, ఆదివారం, 16 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

## బీఆర్ఎస్ కు గవర్నర్ పై గౌరవం వుండదు

### శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్

భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మనమా వ్యవస్థలను నడుపుతున్నాం. 2022 బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం అయన శాసనసభలో మాట్లాడారు. మహిళా గవర్నర్ ను అవమానించేలా వ్యవహరించారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవస్థలను సంస్థలను గౌరవించుకుంటూ ముందుకు వెళుతున్నాం . సీనియర్లమని, పదేళు




మంత్రులుగా చేసినమని చెప్పుకునేవాళ్లు గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారు. వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వంలో అమలు చేస్తున్నాం. మేం అమలు చేసే వాటినే మంత్రివర్గం ఆమోదించి గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచాం. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే? గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉండదు. పదేళ్లు పాలించినవారు మంత్రివర్గం ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారా? వాళ్లకు గవర్నర్ పై గౌరవం లేకనే మహిళను అవమానించారు. ఇది ప్రజా ప్రభుత్వం.. మేం రాజ్యాంగబద్ధంగా వ్యవస్థను గౌరవిస్తాం. సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుంటాం. వారి సూచనలు తీసుకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పదేళ్ల విధ్వంసం, నియంతృత్వాన్ని పారద్రోలి ప్రజలు మార్పును కోరుకున్నారు? అందుకే ప్రజల ఆశీర్వాదంతో మేం ఇక్కడ ఉన్నాం. తెలంగాణ ప్రజలు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసమే గతంలో తెలంగాణలో పోరాటాలు జరిగాయి. భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం. రైతులకు రూ.20624 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర మా ప్రభుత్వానిది. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసిన ఘనత మా ప్రభుత్వానిది. ఎన్నికలను అడ్డు పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం రైతు బంధు ఎగ్గొడితే. మేం అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలల్లో రూ. 7625 కోట్లు రైతు బంధు రైతుల ఖాతాల్లో వేసింది మా ప్రభుత్వమని అన్నారు.

రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచిన ఘనత మా ప్రభుత్వానిది. భూమిలేని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 12 వేలు అందిస్తున్నాం.రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని ఆనాటి ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయలేదు.వరి వేస్తే ఉరే అని మాట్లాడారు. కానీ మేం ధాన్యం కొనుగోలు చేసి రూ.1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించాం. కాళేశ్వరం లేకుండానే రైతులు 1 కోటి 56 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారు. రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. పోరాటాలు చేశామని చెప్పుకునే వారు ఆనాడు చంద్రబాబుకు మోకరిల్లి 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు శాశ్వత మరణ శాసనం రాసింది వాళ్లు కాదా? మేం అధికారంలోకి రాగానే కేంద్రంను కలిసి నీళ్ల కోసం కొట్లాడాం. వైస్ ఆశీర్వాదంతో కేంద్ర మంత్రి అయిన కెసీఆర్ పోతిరెడ్డిపాడు పొక్కను పెద్దది చేస్తుంటే చూస్తూ ఊరుకున్నది నిజం కాదా. తెలంగాణ జిల్లాలను వలస జిల్లాలుగా మార్చి రైతులను పొట్టన పెట్టుకుంది వీళ్లు కాదా . ఆనాడు వీళ్లు సహకరించకపోతే పోతిరెడ్డి పాడు పొక్క పెద్దదయ్యేదా అని అన్నారు.

కెసిఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమీషన్ల కోసం కక్కుర్తి పడి జూరాలను రెండు టీఎంసీ ల నుంచి ఒక టీఎంసీకి తగ్గించి? నీళ్లను శ్రీశైలంకి పంపించడం వల్ల ప్రాజెక్టును పూర్తి చేసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపురించింది. ఎస్ఎల్బీసీని నాలుగేళ్లల్లో పూర్తి చేయాల్సింది పదేళ్లయినా పూర్తి చేయకుండా నల్లగొండకు అన్యాయం చేసింది నిజం కాదా. ఇవాళ జరిగిన ఎస్ఎల్బీసీ ప్రమాదానికి, ఎనిమిది మంది చావుకు కారణం మీరు కాదా. కృష్ణా పరివాహక ప్రాంతంలో పదేళ్లలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదు. మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందని ఇవాళ సభ నుంచి వెళ్లిపోయారు. 15 నెలల్లో కెసిఆర్ సభకు కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చారు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిన నాయకుడు కెసిఆర్. ఎస్ఎల్బీసీ, డిండి పూర్తి చేసి ఉంటే నల్లగొండ కష్టాలు తీరేది కదా. కెసీఆర్ ఏ రోజు వస్తే ఆరోజు కృష్ణా జలాలపై చర్చ పెడదాం. లెక్కలతో సహా నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మాది తప్పయితే బీఆర్ఎస్ నాయకులకు నేను క్షమాపణ చెపదానికి సిద్ధం. ఈ సవాలుకు కెసీఆర్ సిద్ధమా చెప్పాలన అన్నారు.

రోజుకు 10 టీఎంసీలు తరలించుకుపోయే ప్రాజెక్టులు పక్క రాష్ట్రం నిర్మిస్తుంటే కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఒక సామాన్య రైతు గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళితే? విధి లేని పరిస్థితుల్లో ఆనాటి ప్రభుత్వం ఇంప్లీడ్ అయింది. రోజమ్మ రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కెసిఆర్? రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారని అన్నారు.

## భారాస.. సోషల్ మీడియా ద్వారా లబ్ధి పొందాలని చూస్తోంది: మంత్రి సీతక్క

%హైదరాబాద్: భారాస.. సోషల్ మీడియా ద్వారా లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. "సోషల్ మీడియా ద్వారా నేను కూడా చాలా ఇబ్బంది పడ్డాను. నాపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యం కోల్పోయా. నిజాయతీగా పనిచేసే మహిళల ధైర్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీస్తుంది. ఒక మంచి పని చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో పది మంది సాయం చేసేలా ఉండాలి. మార్చురీ అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదు.. ఒక పార్టీని అన్నారు.

రాజకీయంగా ఎదుర్కోవాలి.. కానీ, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడమేంటి? బాడీ షేమింగ్ చేయకూడదు. సోషల్ మీడియాకి హద్దు ఉండాలి. అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడర్‌గా భారాస మారింది. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుందని ఆ పార్టీ నమ్ముతోంది. సోషల్ మీడియాలో భాజపా, భారాస అన్నదమ్ములు. సోషల్ మీడియాలో




పెట్టే పోస్టుల విషయంలో కట్టడికి ఒక చట్టం తీసుకు రావాలి" అని మంత్రి సీతక్క అన్నారు.

## కాంగ్రెస్ హయాంలో 7 రోజులు జైల్లో ఉన్నా: అమిత్ షా

గువాహటి: అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఆందోళన కారణంగా తనని జైల్లో పెట్టారని, తనపట్ల కఠినంగా వ్యవహరించారని పేర్కొన్నారు. డెర్గావ్‌లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని అమిత్ షా గుర్తు చేసుకున్నారు.

"అస్సాంలో హితేశ్వర్ సైకియా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి ఆందోళన నిర్వహించాం. అప్పట్లో నన్ను 7 రోజుల పాటు జైల్లో పెట్టారు. నా పట్ల కఠినంగా వ్యవహరించారు. నాపై భౌతికంగా దాడి చేశారు కూడా" అని అమిత్ షా అన్నారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరఫున రెండు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉ



ండగా అస్సాంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని అమిత్ షా దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని చెప్పారు. 10 వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. ఈ పోలీసు అకాడమీకి లచినత్ బర్ఫుకన్ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. మొఘలుల సామ్రాజ్యకాంక్షను, వారి దాష్టీకాలను ఎదుర్కొన్న వారిలో లచిత్ బర్ఫుకన్ ఒకరు. ఆయన చరిత్ర కేవలం అస్సాంకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందని అమిత్ షా అన్నారు.

## సస్పెన్షన్ కు విరుగుడు మంత్రం...

### వ్యూహాల్లో గులాబీ నేతలు

హైదరాబాద్, మార్చి 15,

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. చివరికి ఆయన సస్పెన్షన్‌కు దారి తీశాయి. ప్రజా సమస్యలపై గౌరవప్రదమైన చర్చ చేయాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. హద్దులు దాటి మాట్లాడారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యకమయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఆయన మాటలపై మండిపడ్డారు. స్పీకర్ స్థానానికి ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ కడిగిపాడేశారు. మీడియాలో కూడా దీనిపై గట్టిగానే చర్చ జరిగింది. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై కవిత, కేటీఆర్, హరీష్ రావులు సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నించారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది.జగదీశ్ రెడ్డి తమ పార్టీ నేత కాబట్టి.. తప్పని పరిస్థితుల్లో మద్దుతుగా నిలవాల్సి వచ్చిందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైగా.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సైతం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. జగదీశ్ రెడ్డికి క్లాస్ పీకారని సమాచారం. ఇకపై నోరు జాగ్రత్త.. బేకారు మాటలు వద్దని హెచ్చరించారని తెలిసింది. కేవలం ఒక్క రోజు మాత్రమే సభకు హాజరైన కేసీఆర్.. ముమ్ముందు జరిగే సమావేశాలకు కూడా హాజరయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక సెషన్ మొత్తానికి జగదీష్ రెడ్డి సస్పెండ్ కావడమనేది బీఆర్ఎస్‌కు మింగుడు పడని విషయం.అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పుడే ఆయన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్ రెడ్డితో ఆ వ్యాఖ్యలు కేసీఆరే చేయించి ఉంటారని కాంగ్రెస్ నేతలు సందేహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యల వివాదం అటు తిరిగి ఇటు తిరిగి కేసీఆర్‌కు తగలడంతో పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అందుకే, ఆయన సస్పెన్షన్ విషయంపై నిరసనలు ఆపేసినట్లు తెలుస్తోంది. పైగా హోలీ సందడిలో వారి నిరసనలు పట్టించుకొనేవారు కూడా ఎవరూ లేరని, అందుకే మళ్లీ అసెంబ్లీ సమావేశాల టైమ్‌లోనే నిరసనలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.అయితే బీఆర్ఎస్ దగ్గర ఉన్న మరో ఆప్షన్.. సస్పెన్షన్ అంశాన్ని రాజకీయం చెయ్యడం. దీనిపై వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. అలాగే సభలో మిగతా ఎమ్మెల్యేలతో కూడా అలాగే మాట్లాడించి సస్పెండ్ అయ్యేలా వ్యూహం రచిస్తుందా? లేదా అక్కడితో ఆ మ్యాటర్ వదిలేస్తుందా అనేది చూడాలి. అయితే, ఈ విషయాన్ని అక్కడితో వదిలేస్తే జగదీశ్ రెడ్డి తప్పు చేశారని బీఆర్ఎస్ అంగీకరించినట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మాటల గురించి కాకుండా.. కేవలం సస్పెన్షన్ విషయాన్నే హైలెట్ చేస్తూ నిరసనలకు దిగే అవకాశం ఉంది. మరి దీనిపై కేసీఆర్ వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి. సస్పెన్షన్‌పై నిరసన? లేదా సైలెన్సా అనేది చూడాల్సి ఉంది.

## రాములమ్మ దూకుడు షురూ...

హైదరాబాద్, మార్చి 15,

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు



తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం... 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదివి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10-సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30-సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది.

# ఖజానా నిల్... బిల్లులు ఫుల్...

విజయవాడ, మార్చి 15,

ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు.సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు.గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు.బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళ్లుగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది.ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని,ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి.కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి. ప్రాధాన్యత క్రమంలో అందరికి పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తున్నట్టు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో పెండింగ్ ఉన్న బిల్లుల్ని ఇప్పుడు క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. బిల్లులు ఎవరికి చెల్లించాలనే నిర్ణయం అధికారుల వద్ద ఉండదనే సంగతి కాంట్రాక్టర్లకు కూడా తెలుసని, ప్రభుత్వంతోనే ఈ వ్యవహారాన్ని తేల్చుకోవాలని సూచిస్తున్నారు.

# నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ

అమరావతి, మార్చి 15,

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలకి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు



ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది.అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకీ సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో అమరావతిలో పనులు ఆగిపోయాయి. అప్పటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రస్తావన తీసుకురావడంతో రాజధాని నిర్మాణానికి అడుగులు పడలేదు. చివరికి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ రాజధానిగా అమరావతినే నిర్ణయించారు. దీంతో అక్కడ పనులు పునఃప్రారంభమయ్యాయి. అమరావతికి పునాది రాయి వేసింది మోదీ అని తర్వాత దశల్లో కూడా ఆయన సహకరం, ఆశీస్సులతోనే నిర్మాణాలు పూర్తి అవుతాయని అసెంబ్లీలోనే ప్రకటించారు. నిర్మాణ పనులకు సంబంధించిన కాంట్రాక్ట సంస్థలకు పనులు అప్పగించే ప్రక్రియకు ఆమోదం తెలపనున్నారు. అనంతరం టెండర్లు దక్కించుకున్న సంస్థలకు పనులు ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. వారికి లెటర్లు పంపిస్తారు. అనంతరం అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి.

## ఎకాట శిబిరంపై పోలీసుల దాడి

### 12 మంది అరెస్టు..రూ 53 వేలు స్వాధీనం

పెదవేగి మార్చి 15,

పెదవేగి మండలంలోని అంబపాలెం గ్రామంలో పేకాట శిబిరం పెదవేగి పోలీసులు దాడి చేసి శుక్రవారం రాత్రి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు వారి వద్ద నుండి 53 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు అంతేకాకుండా 7 ద్విచక్ర వాహనాలను 17 సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు ఈ దాడిలో పెదవేగి ఎస్సై రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ ప్రభుత్వం

### బీఆరెస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు


ములుగుఇచ్చిన హామీలని నెరవేర్చలేనప్పుడు అధికార పార్టీ నాయకులు పదవుల్లో కొనసాగడం ఎందుకని, బహిరంగంగానే హామీలను నేరవేర్చలేమని చేతులు ఎత్తేస్తున్న ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమరి లక్ష్మీనరసింహారావు అన్నారు. కాగా శనివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని మరో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెండ్ పై తీవ్రంగా ఖండించారు.హేయమైన చర్యకు నిరసన తెలిపే స్వేచ్చను కూడా కోల్పోయమన్నారు.

పోలీసులతో అడ్డుకుని నిరంకుశ పాలన చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ములుగు నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్క ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో సారవంతమైన భూములు ప్రతీ యేట వరద ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు.

# విజయసాయిరెడ్డి భవిష్యత్ పక్కా ప్లాన్...

విజయవాడ, మార్చి 15,

వైసీపీలో పడిన అవమానాలకు ప్రతీకారం తీర్చుకునేందుకు మాజీ ఎంపీ సాయిరెడ్డి తహతహలాడుతున్నట్టు తెలుస్తోంది. నాలుగున్నరేళ్లుగా తనలో దాచుకున్న అసంతృప్తి, ఆ పార్టీ అధ్యక్షుడితో ట పడిన అవమానాలకు బదులు తీర్చుకునే క్రమంలోనే తాజా రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ప్రదర్శిస్తున్న దూకుడు వెనుక జగన్ ప్రత్యర్థుల అండదండలు ఉన్నాయనే అనుమానం వైసీపీలో ఉంది. సాయిరెడ్డి డైరెక్ట్ అటాక్ నేపథ్యంలో మున్ముందుజరిగే పరిణమాలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.చార్టర్డ్ అకౌంటెంట్‌గా కెరీర్ ప్రారంభించిన విజయ సాయిరెడ్డి... వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో జగన్‌తో పాటు కేసులు, జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో జగన్ తర్వాత స్థానం తనదేనని భావించారు.వైసీపీలో సాయిరెడ్డి అంతులేని అధికారాన్ని, హోదాను అనుభవించారు. ఎంత వేగంగా వైసీపీలో ఎదిగారో అంతే వేగంగా వైసీపీలో ఆయన ప్రభావాన్ని కోల్పోయారు. వైసీపీలో జగన్ స్థానాన్ని కుదిస్తూ చివరకు పార్టీని వీడే వరకు పరిణామాలు నడిచాయి. ఈ క్రమంలో ఎవరి వాదన కరెక్ట్ అనే దానిపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పదవి, అధికారం అనుభవించి తన దారి తాను చూసుకున్నారనే విమర్శలతో పాటు ఆత్మాభిమానం కోసం వెళ్లిపోయారనే వాదన కూడా ఉంది.2024 ఓటమికి ముందు జరిగిన పరిణామాలతో మనస్తాపం చెందిన సాయిరెడ్డి అదను కోసం ఎదురు చూసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో స్వీయ రాజకీయ భవిష్యత్తు కోసం జాగ్రత్త పడినట్టు తెలుస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జగన్‌కు ఎదురు తిరిగితే జరిగే పరిణామాలను ఊహించే ఆయన తన టైమ్ కోసం ఎదురు చూసినట్టు సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలో గత జూన్‌లో వైసీపీ ఓటమి తర్వాత సాయిరెడ్డి తన దారి తాను చూసుకోవడం ప్రారంభించారు.వైసీపీలో రెండు సార్లు రాజ్యసభకు అవకాశం కల్పించినా ఆ పార్టీలో కొనసాగడం అనవసరం అనే భావనకు రావడం వెనుక చాలా కారణాలు ఉన్నట్టు సాయిరెడ్డి సన్నిహతులు చెబుతున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక విషయాలపై సాయిరెడ్డి ప్రమేయాన్ని, ప్రాధాన్యతను తగ్గించడం, అధికారుల ఎదుట చులకన చేయడం, సాయిరెడ్డి బాధ్యతలు చెవిరెడ్డి నిర్వహిస్తారని ఐఏఎస్ అధికారులకు నేరుగా స్పష్టం చేయడం వంటి అంశాలతో జగన్‌తో దూరం పెరిగినట్టు తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలుగులోకి వచ్చిన ఢిల్లీ లిక్కర్ స్కామ్, సౌత్ గ్రూప్ పరిణామాలతో జగన్ - సాయిరెడ్డి మధ్య



దూరం మరింత పెరిగినట్టు తెలుస్తోంది. సౌత్ గ్రూప్ వ్యవహారంలో సాయిరెడ్డి సమీప బంధువు శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ కావడం వైసీపీ అధినేత జగన్‌ను చికాకు పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో జరిగిన పరిణామాలతో సాయిరెడ్డి ప్రమేయం ఉందంటూ జరిగిన ప్రచారం ఆయన్ని మనస్తాపానికి గురి చేసిందనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలో ఇటీవల రాజ్ కసిరెడ్డి పేరును నేరుగా సాయిరెడ్డి బయటపెట్టారు. ఈ మొత్తం పరిణామాలు ఆర్థిక లావాదేవీలతో ముడిపడినవి కావడంతో సాయిరెడ్డి-జగన్ మధ్య విభేదాలు తీవ్రమైనట్టు తెలుస్తోంది.నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీని వీడటం వెనుక సాయిరెడ్డి ప్రోత్సాహం ఉందంటూ ఆయన వ్యతిరేక వర్గం తాడేపల్లిలో విస్తృతంగా ప్రచారం చేసింది. సాయిరెడ్డి లోక్‌సభకు వెళితే ఆ స్థానంలో మరొకర్ని నియమించుకోవచ్చని భావించారు. నిజానికి సాయిరెడ్డికి లోక్‌సభకు వెళ్లడం ఇష్టం లేదు. రెండు విడతల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి దగ్గర కావడానికి ఆయన రాజ్యసభ పదవి ఉపయోగపడింది. రాజ్యసభలో బీజేపీకి తగినంత బలం లేకపోవడం కూడా ఇందుకు కారణమైంది. బలవంతంగా లోక్‌సభకు పంపే ప్రయత్నాలు చేయడంతో వైసీపీని వీడాలనే భావన బలపడినట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ధిక్కార స్వరం వెనుక పూర్తి స్థాయి రాజకీయ అండదండలు ఆశీస్సులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఢిల్లీ స్థాయిలో భరోసా లభించిన తర్వాతే ఆయన స్వరంలో మార్పు వచ్చినట్టు తెలుస్తోంది. వైసీపీని వీడాలని నిర్ణయించుకున్న తర్వాత కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సంప్రదింపులు కూడా జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి ఏర్పడటంతో సాయిరెడ్డి చేరికు చిక్కులు ఏర్పడినట్టు తెలుస్తోందిఈ క్రమంలోనే కాకినాడ సీ పోర్ట్ వ్యవహారంలో సాయిరెడ్డిపై కేసు నమోదైంది. తన పేరును ఇరికించడం వెనుక కుట్ర ఉందని సాయిరెడ్డి అనుమానిస్తున్నారు. దీంతో నేరుగా జగన్ సోదరుడు విక్రాంత్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చారు. వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి పేరుతో పాటు లిక్కర్ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. ఇదంతా యాధృచ్ఛికంగా జరిగింది కాకపోవచ్చనే సందేహాలు ఉన్నాయి.సాయిరెడ్డి నేరుగా కొన్ని పేర్లను ప్రస్తావించడం భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు సంకేతాలనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఆయనకు గవర్నర్ పదవి గ్యారంటీ అనే ప్రచారం ఢిల్లీలో జరుగుతోంది. ఇటీవల ఉపరాష్ట్ర పతి హైదరాబాద్ పర్యటనకు వచ్చినపుడు సాయిరెడ్డి అక్కడ ప్రత్యక్షం అయ్యారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించినా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గానే ఉంటున్నారు.అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేయడం ద్వారా సాయిరెడ్డి ఆ పార్టీ ముద్ర నుంచి బయటపడే ప్రయత్నాలు చేస్తున్నారనే వాదన కూడా ఉంది. ఆయన ఏ పార్టీలో చేరాలన్నా మొదట వైసీపీ ముద్ర నుంచి వదిలించుకోవాలనే కండిషన్‌తోనే తాజా పరిణామాలు జరుగుతున్నట్టు సమాచారం. తన తర్వాత తన కుటుంబ సభ్యులకు పొలిటికల్ కెరీర్ అందించే క్రమంలోనే సాయిరెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారనే ప్రచారం ఉంది.

# మరో సిక్స్ లైన్ హైవే

విశాఖపట్టణం, మార్చి 15,

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త నేషనల్ హైవేలు, గ్రీన్ ఫీల్డ్ హైవేల పనువు వేగంగా సాగుతున్నాయి. కొన్ని హైవేల పనులు ముగింపు దశకు చేరాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కీలమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి. ఈ హైవే విశాఖ – రాయపూర్ మధ్య ఆరు వరుసలగా ఎకనామిక్ కారిడార్ ఎక్స్‌ప్రెస్ హైవే 130 సీడీగా నిర్మాణం అవుతోంది. రూ.20 వేల కోట్లతో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో.. ఎలాంటి అడ్డంకులు లేకుండా దూరాభారాన్ని తగ్గించేందుకు కేంద్రం ఈ హైవే నిర్మాణ పనులు చేపట్టింది. త్వరలోనే నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి.ఈ నేషనల్ హైవే ఛత్తీస్‌గఢ్ రాయపూర్‌లోని అభన్‌పూర్ దగ్గర గ్రీన్‌ఫీల్డ్ హైవేగా మొదలవుతుంది.. అక్కడి నుంచి ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లా కొత్తవలస మండలం సంతపాలెం మీదుగా అనకాపల్లి జిల్లా సబ్బవరం దగ్గర ముగియనుంది. మూడు జిల్లాల పరిధి (విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి)లో రూ.3,215.81 కోట్ల విలువైన పనులు చేపట్టారు. ఈ క్రమంలో మూడు జిల్లాల్లో ఇంటర్ ఛేంజింగ్ ఫ్లైఓవర్లు నిర్మించారు. వీటితో గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి వాహనాలు మిగతా రోడ్లలోకి, హైవే పైకి వెళ్లడానికి వీలుగా ఉంటుందంటున్నారు. రాయపూర్–విశాఖ మధ్య దూరం 590 కి.మీ ఉంటే.. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో 464.662 కి.మీకు తగ్గుతాయంటున్నారు.ఈ హైవేతో ప్రయాణ సమయం 14 గంటల నుంచి 9 గంటలకు తగ్గుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర నుంచి సాధారణ ప్రయాణికులతో పాటు వాణిజ్య వాహనాలకు ఉపయోగకరంగా ఉంటుంది అంటున్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితో పాటుగా ఆ చుట్టుపక్కల భూముల్లో ధరల పెరిగాయంటున్నారు. ఈ హైవేతో విశాఖపట్నంలో రెండు పోర్టులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్గో కార్యకలాపాలకు వీలవుతుంది అంటున్నారు. రెండు పొరుగు రాష్ట్రాలతో పాటు విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధికి దోహద పడుతుందని చెబుతున్నారు. ఈ హైవే పనులు త్వరలోనే పూర్తవుతాయని.. త్వరలోనే రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

# కాళ్లూ చేతులూ కట్టేసి..

**తలలు బకెట్లలో ముంచేసి**

**బి ఇద్దరు కుమారులను చంపేసిన..**

**తండ్రి ఉరి వేసుకొని ఆత్మహత్య**

**పిల్లలు పోటీ ప్రపంచంలో**

**రాణించలేకపోతున్నారని సూసైడ్ నోట్**

**వానపల్లి చంద్రశేఖర్, భార్య తనూజ**

సర్పవరం జంక్షన్ :మార్చి 15, (

బిడ్డలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కాలయముడిగా మారాడు. అత్యంత క్రూరంగా వారి జీవితాలను చిదిమివేశాడు. కాళ్లూ చేతులను తాళ్లతో కట్టేసి, నీళ్ల బకెట్లలో తలలు ముంచి ఊపిరి తీశాడు. ఆనక తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, సొంతిల్లు, మంచి కుటుంబం ఉన్నా, ఈ పోటీ ప్రపంచంలో తన పిల్లలు రాణించలేరని, దీంతో వారిని చంపేసినట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. హోలీ పండుగ రోజు కాకినాడలోని సుబ్బారావునగర్‌లో జరిగిన ఈ దారుణం తీవ్ర విషాదాన్ని నింపింది. సర్పవరం సీఐ పెద్దిరాజు కథనం మేరకు.. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్ కాకినాడ జిల్లా వాకలపూడిలోని ఓఎన్‌జీసీ కార్యాలయంలో అసిస్టెంట్ ఎకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. నగరంలోని ఓ ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య తనూజ, ఒకటో తరగతి చదివే జోషిల్ (7), యూకేజీ చదివే నిఖిల్ (6) పిల్లలున్నారు. వారు సరిగా చదవడం లేదంటూ ఇటీవలే పాఠశాలను మార్పించారు.

భార్యను నమ్మించి.. పిల్లల్ని ముంచాడు..: హోలీ సందర్భంగా చంద్రకిశోర్ శుక్రవారం భార్య, పిల్లలను తీసుకుని తమ ఆఫీసులో వేడుకలకు వెళ్లాడు. అక్కడే ఉండాలని పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ వద్దకు తీసుకెళ్తున్నానని, పది నిమిషాల్లో వస్తానని భార్యను అక్కడే ఉండమని చెప్పి వెళ్లాడు. ఎంతసేపటికీ భర్త రాకపోవడం, ఫోన్ చేసినా, ఎత్తకపోవడంతో తనూజ తోటి ఉద్యోగులతో కలిసి ఇంటికి చేరారు. కిటికీలోంచి చూడగా, భర్త ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడు. బలవంతంగా తలుపులు తెరిచి చూడగా, పిల్లలిద్దరూ కాళ్లూ చేతులకు కట్లతో నిండా నీళు ఉన్న బకెట్‌లలో తలలు మునిగిపోయి ఉన్నారు. దీంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారామె. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తన పిల్లలు పోటీ పడలేక పోతున్నారని, వారికి భవిష్యత్తు లేదని, అందుకే ఇద్దరు పిల్లలను చంపి తాను కూడా చనిపోతున్నానని చంద్రకిశోర్ సూసైడ్ నోటులో రాసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడండి

## ఎంపీడీవో సత్యన్న,గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ గ్రామంలో భారీగా ర్యాలీ

ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని దాని వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామంలో పంచాయతీ కార్యాలయం నుంచి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అంటూ జిల్లా అధికారులు,ఎంపీడీవో సత్యన్న,ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ దినాకర్ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ లో వారు మాట్లాడుతూ.ప్లాస్టిక్ వాడకన్ని తగ్గించండి. భూమిని కాపాడలని ప్రతిరోజు చర్యలు ముఖ్యమైనవి, ప్లాస్టిక్ రహిత జీవితాన్ని ఎంచుకోవాలనిభూమి దినోత్సవం నాడు మాత్రమే కాకుండా ప్రతిరోజు ప్లాస్టిక్ నో చెప్పాలని ఆలోచించండి, ప్లాస్టిక్లను నివారించండి.కాగితపు సంచలను ఉపయోగించండి, ప్లాస్టిక్ సంచులను ఉపయోగించడం మానేయలని పచ్చని రేపటి కోసం ప్లాస్టిక్ కు నో చెప్పండి ప్లాస్టిక్ వాడటం మానేయండి మరియు ప్రాణాలను నుంచి రక్షణ చేసుకోవాలని సూచించారు.

# ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు

నెల్లూరు, మార్చి 15,



ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు వీడుతోంది. గత కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ల తనిఖీలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు వైకల్యాన్ని బట్టి గరిష్ఠంగా రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ పత్రాలతో పెన్షన్లు పొందుతున్నారనే అభియోగాలపై ఆరోపణలు రావడంతో వికలాంగుల పెన్షన్లను తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు పూర్తైన తనిఖీల్లో వేల సంఖ్యలో అక్రమార్కులు బయట పడ్డారు.వైకల్యం లేకున్నా అడ్డదారిలో ధృవీకరణ పత్రాలను సంపాదించి పెన్షన్లు పొందుతున్న వారి గుట్టు రట్టవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలలో వేలాదిమంది అక్రమార్కులు పొందుతున్నట్టు గుర్తించారు. రూ.6వేలు, రూ.15వేల పెన్షన్లు పొందే వారిలో అనర్హులను గుర్తించి వారి పెన్షన్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.రాష్ట్రంలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న 25వేల మందిలో 19వేల మందిని ఇప్పటికే సమగ్రంగా తనిఖీ చేశారు. వాటిలో ఉన్న వివరాల ఆధారంగా 3వేల మందికి రూ.15వేల పెన్షన్లకు అనర్హులుగా గుర్తించారు. ప్రకాశం జిల్లాలో స్వల్ప వైకల్యం ఉన్న 300మందికి రూ.15వేల పెన్షన్లు చెల్లిస్తున్నారు. 19వేలమందిలో దాదాపు 10వేల మందికి రూ.6వేల పెన్షన్ పొందడానికి మాత్రమే వైకల్యాన్ని గుర్తించారు. గరిష్ట పెన్షన్ పొందుతున్న వారిలో ఇప్పటికే 24వేల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు.మరోవైపు రాష్ట్రంలో 7.96లక్షల మంది ప్రస్తుతం రూ.6వేల పెన్షన్ పొందుతున్నారు. వీరిలో2లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేసి లక్షన్నర మంది సమాచారాన్ని ఆన్‌లైన్ చేశారు. వారిలో స్వల్ప వైకల్యం, వైకల్యం లేకున్నా 40వేల మంది పెన్షన్లు పొందుతున్నట్టు గుర్తించారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లతో వికలాంగుల పెన్షన్లలో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేల చెల్లిస్తుండగా దివ్యాంగులకు సగటున దివ్యాంగులకు గరిష్ఠంగా రూ.15వేలు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులను పెన్షన్లలో చేర్చారు. పెన్షన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రతి నెల రూ.3వేల కోట్లను ఖర్చు చేస్తోంది.మరోవైపు ఏపీలో ప్రతి నెలల దాదాపు 63లక్షల మందికి రకరకాల పెన్షన్లను చెల్లిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 90శాతం మందికి తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేశారు. రైస్ కార్డుల ప్రతిపాదికన ప్రతి కుటుంబంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లను మంజూరు చేశారు. ఈ క్రమంలో అడ్డదారిలో పెన్షన్లను దక్కించుకున్న వారి సంఖ్య లక్షల్లో ఉంది. రాజకీయ సిఫార్సులు, సిబ్బంది అవినీతితో అర్హత లేకున్నా పెన్షన్లను ఎడాపెడా ఇచ్చేశారు. అనర్హులను గుర్తించే విషయంలో రాజకీయ విమర్శలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది.

# అందరిని దూరం చేసుకుంటున్నారే...

ఒంగోలు, మార్చి 15, (

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు దగ్గర వాళ్లంతా దూరమవుతున్నారు. నా అనే వాళ్లు ఎవరూ ఆయన వద్ద ఉండకుండా పోతున్నారు. అయిన వాళ్లే శత్రువులుగా మారుతున్నారు. జగన్ కు అధికార పక్షం కంటే ఇప్పుడు స్వపక్షమే పెద్ద ఇబ్బందిగా మారింది. అసలు ఎందుకీ పరిస్థితి? జగన్ లో లోపమా? లేక పక్కన ఉన్న వాళ్లు పక్కదోవ పట్టిస్తున్నారా? ఐఏఎస్ లు కావచ్చు.. సొంత మనుషులు కావచ్చు. ఎవరైనా చెప్పిన మాటలను విని తనను కష్టకాలంలో ఆదుకున్న వారిని దూరం చేసుకుంటే ఎవరికి నష్టమన్నది జగన్ ఆలోచిస్తున్నారా? లేదా? అని అనిపిస్తుంది. ఎందుకంటే 2019 ఎన్నికల తర్వాత నుంచే ఈ రకమైన పరిస్థితిని జగన్ ఎదుర్కొంటున్నారు. సాధారణంగా రాజకీయ నేతలు కుటుంబ సభ్యులపై ఆధారపడతారు. అందరినీ కలుపుకుని వెళ్లాలని ప్రయత్నిస్తారు. వారికి పదవులు ఇచ్చో.. మరొక రూపంలోసాయం అందించో.. తనకు వ్యతిరేకంగా మారకుండా చేసుకుంటారు. చంద్రబాబు నాయుడును చూసైనా నేర్చుకోకపోతే ఎట్లా? ఎన్టీఆర్ ను దించేసి పార్టీని చేతుల్లోకి తీసుకున్నప్పటికీ నందమూరి కుటుంబాన్ని ఆయన దూరం చేసుకోలేదు. ఒక్క దగ్గుబాటి కుటుంబంతో మాత్రమే నిన్నటి వరకూ కొంత పొరపచ్చాలుండేవి. అవి కూడా మొన్నటితో మాసిపోయాయి. ఎన్టీఆర్ వారసులెవరు తన రాజకీయాలలకు అడ్డుపడకుండా వారిని చూసుకోగలిగారు. ఇక తన సొంత కుటుంబంలో కూడా చంద్రబాబు ఎప్పుడూ విభేదాలు పెట్టుకోలేదు. చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు కొంతకాలం విభేదించినా తర్వాత మళ్లీ అన్న పంచన చేరిపోయారు.కానీ జగన్ అధికారంలోకి రాగానే చెల్లి వైఎస్ షర్మిలను దూరం చేసుకున్నారు. తర్వాత తల్లికి దూరమయ్యారు. చివరకు చెల్లి, తల్లిపైన న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక అధికారం కోల్పోయిన తర్వాత తన దగ్గర బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పార్టీని వీడి వెళ్లారు. జగన్ వైఖరి నచ్చకే ఆయన పార్టీని వదిలి తన ప్రత్యర్థి పంచన చేరారు. ఇక తాజాగా విజయసాయిరెడ్డి కూడా దూరమయ్యారు. విజయసాయిరెడ్డి బంధువు కాకపోయిన దగ్గర బంధువు కింద లెక్కే. ఎందుకంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ఆయన కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయిరెడ్డి తర్వాత క్రమంగా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత జగన్ పైనే ఉంది. విజయసాయిరెడ్డి ఏదైనా పొరపాటు చేసినా పిలిచి మందలించే స్వేచ్ఛ కూడా జగన్ కు ఉంది. కానీ ఆ రెండూ కాదని సాయిరెడ్డి తనంతట తానే దూరమయ్యేలా జగన్ చేసుకున్నారంటే జగన్ కు బంధువుల పొడగిట్టదన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. జనంలోకి కూడా ఈ ఘటనలు తప్పుడు ప్రచారానికి వెళతాయి. జనం కూడా అదినమ్మి జగన్ కు వ్యతిరేకమయ్యే అవకాశముంది. అదే సమయంలో దగ్గర బంధువులే దూరమయి ఆరోపణలు చేస్తుంటే చూసే వారికి నిజం అనిపించక మానదు. జగన్ ది స్వయంకృతాపరాధమేననిచెప్పాలి. ఇందులో ఎవరి తప్పిదం లేదు

# కనిపించని ఆర్కే...

గుంటూరు, మార్చి 15,



మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గత కొద్ది రోజులుగా యాక్టివ్ గా కనిపించడం లేదు. ఆయన కొన్ని నెలల నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. పూర్తిగా వ్యవసాయానికే పరిమితం అయినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన సైలెంట్ అయినట్లు తెలిసింది. మంగళగిరి నియోజకవర్గంలోనూ ఆయన కార్యకర్తలను కలవడం లేదు. చంద్రబాబు నాయుడుపై న్యాయస్థానాలకు వెళ్లడంతో పాటు అనేక కేసులు వేయడంతో తనకు ఈ పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భావించి ఆళ్ల రామకృష్ణారెడ్డి మౌనాన్నే ఆశ్రయించినట్లు కనపడుతుంది. వైసీపీ అధినేత జగన ను వచ్చి కలిసిన సందర్భం కూడా లేకపోవడం విశేషం.ఆళ్ల రామకృష్ణారెడ్డి వరసగా రెండుసార్లు మంగళగిరి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి గెలిచారు. 2019 ఎన్నికల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై విజయం సాధించారు. అయితే మంత్రివర్గంలో వైఎస్ జగన్ కు ఆయన చోటు కల్పించలేదు. ఎన్నికల ప్రచారంలో నాడు మంత్రి పదవి ఇస్తామనని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని వదిలేశారు. మంత్రి పదవిదక్కలేదన్న అసంతృప్తితో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కన పెట్టి మంగళగిరి టిక్కెట్ ను చిరంజీవికి ఇచ్చారు. దీంతో ఆళ్ల రామకృష్ణారెడ్డి తన ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. జగన్ ను కూడా నాడు కలిసేందుకు ఇష్టపడలేదు.ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా నియమితులు కావడంతో ఆమె వెంట నడవాలని భావించి కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. కానీ తర్వాత మళ్లీ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి తిరిగి వైసీపీ లోకి వస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు జగన్ కూడా ఆళ్ల రామకృష్ణారెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం తరుపునే కాకుండా, పార్టీ విషయాలపై బలమైన గొంతుకగా ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో మంగళగిరి నుంచి నారా లోకేశ్ విజయం సాధించడంతో పాటు వరసగా వైసీపీ నేతలపై కేసులు నమోదవుతుండటంతో ఆయన కొంత డైలమాలో పడినట్లు సమాచారం.వైసీపీలో మరొక చర్చ జరుగుతుంది. ఆయనకు మంగళగిరి సీటు కాకుండా ఈసారి సత్తెనపల్లి సీటును ఇచ్చేందుకు జగన్ సిద్ధమయినట్లు వార్తలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరిని వదిలి పెట్టి వెళ్లేందుకు ఇష్టపడటం లేదని తెలిసింది. తాను ఓటమి చెందిన మంగళగిరి నుంచే మళ్లీ పోటీ చేయాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి భావిస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆ రకమైన హామీ జగన్ నుంచి లభిస్తే తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారట. అయితే జగన్ దీనిపై ఇంత వరకూ క్లారిటీ ఇవ్వకపోవడంతోనే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారని చెబుతున్నారు.

# అర్ధరాత్రి గోవుల అపహరణ గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో వరుస ఫిర్యాదులు

గుడూరు

తిరుపతి జిల్లా గూడూరులో గోవులు మాయం మిస్టరీగా మారింది. వరుస ఘటనలతో “పుష్ప” స్మగ్లింగ్ ను తలపించేలా నెంబరు ప్లేట్ లేని రక రకాల వాహనాల్లో గోవులను స్మగ్లింగ్ చేయడం తిరుపతి జిల్లా గూడూరులో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత 20 రోజులుగా సుమారు 150కి పైగా, కోటి రూపాయల విలువైన గోవులు మాయం అయినట్లు అంచనా. ఇక్కడ మాయమవుతున్న గోవులు సముద్ర మార్గంలో విదేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతున్నాయా..? అనే అనుమానాలు లేకపోలేదు. భారతీయ జీవన విధానంలో భాగమైన గోవులను అంతం చేసేందుకు రెండు, మూడు ముఠాలుగా ఏర్పడి గోవులకు మత్తు ఇచ్చి వాటిని ప్యాసింజర్, ట్రక్ లలో ఎక్కించి అర్ధరాత్రి వేళ అక్రమంగా తరలించుకు వెళుతున్నట్లు సిసి కెమెరాల్లో రికార్డయిన వీడియోల్లో కనిపిస్తోంది. గూడూరు నిమ్మ మార్కెట్లో ఎద్దుల బండ్లు వద్ద కట్టి ఉంచిన ఎద్దుల అపహరణతో మొదలు పెట్టిన పర్వం నేటికీ కొనసాగుతోంది. గోవుల అదృశ్యం పై గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో సుబ్బారెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిసి పుటేజీలను పరిశీలించిన పోలీసులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. జాతీయ రహదారిపై భూదనం టోల్ ప్లాజా వద్ద సిసి పుటేజీల పరిశీలించారు. గూడూరు శివారు ప్రాంతాల్లో గోవధ ఏమైనా జరుగుతుందా అనే కోణంలో పోలీసు దర్యాప్తు సాగుతుంది.

# పేదల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి సహాయ నిధి. ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

నందికొట్కూరు : మార్చి 15

పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక ఆశజ్యోతి అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణం 13వ వార్డులో గొల్ల సైదమ్మ అను మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ, 25000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో



ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, చిన్నరాజు, అశోక్, నాయకులు జాకీర్ హుస్సేన్, రవీంద్ర రెడ్డి, మహేశ్వరరెడ్డి, శేఖర్, శాలిబాషా, అబ్దుల్లా, శ్రీనివాసులు, శ్రీకాంత్, మల్లికార్జున రెడ్డి, కృష్ణారెడ్డి, అయ్యన్న, కళాకార్, మోహన్, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

==============================చీచీచీ

# బిర్యానీతో పాటు బావర్చీ హలీం

హైదరాబాద్ సమయంలో హలీం వంటకాలను తినడం అనవాయితీ.ఈ మాసంలో హలీం వంటకాలకు ఉన్న క్రేజీయే వేరు . వెజ్ ,నాన్ వెజ్ హలీంలకు ఈ మాసంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ ముషీరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ లోని బావర్చి రెస్టారెంట్ లో బిర్యానీతో పాటు రంజాన్ మాసంలో హలీం రుచులను అందించేందుకు ముందుకు వచ్చినట్లు సంస్థ డైరెక్టర్ సల్మాన్ మన్సూరి తెలిపారు. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా బావర్చి రెస్టారెంట్ కస్టమర్లకు సాంప్రదాయ పద్ధతుల్లో హలీం వంటకాల రుచులు అందించేందుకు ముందుకువచ్చిందన్నారు. మాంసం, నెయ్యి ,గోధుమలు, బియ్యం,మసాలాలు, డ్రై ఫ్రూట్స్ తో గంటల తరబడి ఉడికించి తయారు చేస్తున్నామని తెలిపారు. 31 ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలకు రుచికరమైన హలీం వంటకాలను అందిస్తున్నట్లు సల్మాన్ మన్సూరి తెలిపారు.

# 12వ వార్డు రాజనగరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

వనపర్తి

ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి ఆదేశాల మేరకు

రాజనగరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం వనపర్తి కాంగ్రెస్ టౌన్ కమిటీ అధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడుతూ ...

12వ వార్డు రాజనగరం అభివృద్ధి లో పరుగులు పెట్టాలని, రోడ్లు, వంతెనలను, డ్రైనేజ్ వ్యవస్థను, లెవెన్ కె.వి కరెంటు వైర్లు తొలగింపులోనూ , అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేక దృష్టితో రాజనగరం ని అభివృద్ధి పరచడానికి సిద్ధంగా ఉన్నామని, రాబోయే స్థానిక కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని చీర్ల చందర్ అన్నారు.కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని వారు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చీర్లచందర్ తో పాటు అడ్వకేట్ బుచ్చన్న , కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి , నాగిరెడ్డి , మాజీ సర్పంచ్ కృష్ణయ్య , మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి నక్కరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగు రామకృష్ణ, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తగొల్ల శ్రీనివాసులు, మాజీ సింగిల్ వెండు వైస్ చైర్మన్ ముద్దంగుల శీను, మాజీ డైరెక్టర్ సంజీవ్ సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి డి. రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండం కురుమూర్తి (ఆటో ), సారగండ్ల మన్యం , మాజీ వార్డు మెంబర్ దేశెట్టి రాములు, సీనియర్ నాయకులు గొడుగు సత్యనారాయణ, గిర్ని రాములు, ఉప్పరి నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీ, జిల్లా సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మురికి కాలువల్లోకి మిషన్ భగీరథ నీళ్లు

పెద్దపల్లి

మంచి లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా మొదలైన మిషన్ భగీరథ ఇంటింటికి నల్లా నీరు పెద్దపల్లి జిల్లాతో పాటు పెద్దపల్లిలో నిర్వహణ లోపం, అసంపూర్తి పనులు, కాంట్రాక్టర్ల అవినీతి, అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యంతో ఇప్పటికి అబాసు పాలవుతూనే ఉన్నది. పెద్దపల్లి పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా, పర్యవేక్షణ అధికారం మున్సిపల్ కమిషనర్ అధీనం లో ఉన్నది. మున్సిపల్ లో 36 వార్డులు ఉండగా నీటి సరఫరా నీటి సరఫరాను ప్రతి వార్డులోని ఆయా గల్లీలకు రోజు వారి పద్ధతిలో వదులుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, అసలు సమస్య నిత్యం కొన్ని వేల లీటర్లు వృధాగా పోతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్లు పంపుల బిగింపు సరిగా చేయక పోవడం, దానికి తోడు నీటి అవసరం లేని వాళ్ళకు కూడా పైపులు బిగించారు. దీంతో పలు వార్డుల్లో ప్రజలు నీటి లీకేజి సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా, నీటి అవసరం లేని వాళ్ళు మాత్రం సదరు భగీరథ మంచినీటిని మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంక్ ల్లోకి వదిలి



పెడుతున్నారు. దీంతో పలు వార్డుల్లో రోజు కొన్ని వేల లీటర్లు మంచి నీరు వృధాగా పోతున్నాయి. ఇక నీటిని వదిలే సిబ్బంది సమయ పాలన లేకపోవడం మరి దారుణం. నీటిని వదిలితే సుమారు రెండు గంటల వరకు కూడా నీరు వృధాగా పోతున్నా పట్టించుకోరు. తమ డ్యూటీ వదలడం, నిలిపి వేయడం మాత్రమే అంటున్నారు. అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నా వారి జాడ ఎక్కడ కానరావడం లేదు. ఇలా ప్రతి నిత్యం 36 వార్డుల్లో కొన్ని వేల లీటర్లు నీరు వృధాగా పోతున్నా నివారణ చర్యలు శూన్యం. అసలే ఎండా కాలం ఇంకా రెండు నెలలు బాసిని తీవ్రత పెరుగు తున్నది. నీటి కష్టాలు కొన్ని ప్రాంతాల్లో ప్రారంభమైనా, ఇక్కడి మున్సిపల్ అధికారులకు మాత్రం విధి నిర్వహణ మరిచిపోయినట్లు ఉన్నారు. దీనికి తోడు ప్రతి వార్డులో నీటి లీకేజీలు దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ మరమ్మతులు చేసినా అవి లాంటి ఫలితాలు ఇవ్వకపోగా భారీ ఎత్తున నీటి లీకేజిలతో చిన్నపాటి కాలువలు తలపిస్తున్నాయి. ప్రతినిత్యం పట్టణంలో తిరిగే అధికారులకు ఈ దృశ్యాలు ఎందుకు కనిపించడం లేదో అర్థం కాని ప్రశ్న. జిల్లా అధికారుల సమీక్షలు కూడా వీరి నిర్లక్ష్యంతో వృధా ప్రయాసే అవుతున్నది. పట్టణంలోని అమర్ నగర్, సుభాష్ నగర్, జెండా చౌరస్తా గల్లీ, తెనుగువాడ ఇలా చెప్పుకుంటూ పోతే ఏ వార్డు పరిశీలించిన ఇదే తంతు కొనసాగుతున్నది. అలాగే రోడ్డు మీద చాలా మంది భగీరథ నీరును వాహనాలు శుభ్రం చేసుకోవడం తదితర పనులకు వినియోగించు కోవడం కూడా జరుగుతున్నది. ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేలా కొన్ని కోట్ల వ్యయంతో బృహత్తర పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంటే, అధికారుల నిర్లక్ష్యం మూలంగా వృధా అవుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నీటి వృధాను, లీకేజలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు. వేసవి నీటి కష్టాలు రాకముందే మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్

జయశంకర్ భూపాలపల్లి,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని జిల్లా విద్యాధికారి రాజేందర్ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ ఢ పీజీ కళాశాలలో

కార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్ లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు.

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు.

యువ ఉత్సవ్ కు ముఖ్య

అతిథిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యు వ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. జిల్లా యువజన సంక్షేమాధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు.

# ఆందోళనలో పరిటాల ఫ్యాన్స్..

అనంతపురం, మార్చి 15,

టీడీపీ యువ నాయకుడు పరిటాల రవి ఓపికకు అధిష్టానం పరీక్ష పెడుతోంది. పదవుల పరంగా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ఇదిగో అదిగో అంటూ నిరీక్షించేలా చేస్తోంది. దాంతో టీడిపి అది నాయకత్వం మీద ధర్మవరం టీడీపీ కార్యకర్తలతో పాటు అనంతపురం జిల్లాలోని పరిటాల అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారంట. అధిష్టానం మాటకు కట్టుబడి సీటు త్యాగం చేసిన తమ యువ నేతకు ఎందుకు ఇలా జరుగుతుందని టీడీపీ కేడర్ ఆవేదన వ్యక్తం చేస్తుందంట. అసలు పరిటాల వారసుడి విషయంలో అధిష్టానం లెక్కలేంటి?పరిటాల.. ఆ పేరు అనంతపురం మాత్రమే కాకుండా రాష్ట్రంలో రాజకీయ పరిజ్ఞానం ఉన్నవారికి పరిచయం అక్కరలేని పేరు.. తెలుగు దేశం పార్టీతో మూడు దశాబ్దాల అనుబంధం ఉంది పరిటాల కుటుంబానికి.. ఉమ్మడి అనంతపురం జిల్లానే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిటాల రవి అభిమానులు ఉన్నారు. ఒంటి చేత్తో జిల్లా రాజకీయాలను శాసించారు పరిటాల రవి.. 2004 వైఎస్ గాలిలో కూడ ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ 6 స్థానాలు గెలుపొందింది అంటే అది పరిటాల రవి చలవే.అయితే పరిటాల రవి వారసుడు పరిటాల శ్రీరామ్‌కు కాలం అసలు కలసి రావడం లేదు. 2019 ఎన్నికల్లో మొదటి సారి రాప్తాడు నుంచి పోటీ చేసిన ఆయన ఓడిపోయారు. ఆ తర్వాత రాప్తాడు టీడీపీ ఇన్చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆయన్ని అధిష్టానం ధర్మవరానికి మార్చింది. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గొనుగుంట్ల సూర్యనారాయణ బీజేపీ లోకి వెళ్లిపోవడంతో టీడిపి అధినేత చంద్రబాబు ధర్మవరం బాధ్యతలను శ్రీరాం కు అప్పగించారు. ఇంఛార్జి బాధ్యతలు చేపట్టగానే శ్రీరాం పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ ధర్మవరం ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అయితే పొత్తులో భాగంగా ధర్మవరం స్థానం బీజేపీ కి వెళ్లడం అక్కడ నుంచి సత్య కుమార్ పోటీ చేయడం ఎంఎల్ఏ గా, మంత్రిగా బాధ్యతలు చేపట్టడం చకచకా జరిగిపోయాయి.వైసీపీ హయాంలో ధర్మవరం టిడిపి కేడర్ పూర్తిస్థాయిలో ఢీలా పడిన సమయంలో ధర్మవరం టీడీపీ బాధ్యతలను పరిటాల శ్రీరామ్ భుజానికి ఎత్తుకున్నారు. ధర్మవరం ప్రతి ప్రాంతం తిరుగుతూ ముఖ్యంగా వైసీపీకి అత్యంత పట్టున్న ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలపై ఫోకస్ పెంచి నాలుగేళ్ల పాటు ధర్మవరం టీడీపీ లో మంచి ఊపు తెచ్చారు. నిజానికి ధర్మవరం ప్రాంతం టీడీపీకి ఎప్పుడు కంచు కోటే.. కానీ గతంలో ఎంఎల్ఏ గా పని చేసిన గొనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి బీజేపీ లోకి జంప్ కావడంతో టీడీపి కుదేలైంది.

పరిటాల కుటుంబానికి ధర్మవరం ప్రాంతం కొత్తేమీ కాదు కానీ గత 20 ఏళ్లుగా రాప్తాడు కే పరిమితం కావడంతో ధర్మవరం ప్రాంతానికి దూరం అయ్యారు. అయితే క్యాడర్ లో పరిటాల కుటుంబానికి ఉన్న క్రేజ్ మాత్రం చెక్కు చెదరలేదు. సూరి టిడిపి కి హ్యాండ్ ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ధర్మవరం ప్రాంతానికి వారి అవసరం పడింది. ధర్మవరంలో అడుగుపెట్టినప్పటి నుంచి శ్రీరామ్ క్యాడర్‌లో జోష్ నింపుతూ సైకిల్‌ని పరిగెత్తించే పనిలో పడ్డారు. పరిటాల శ్రీరామ్ కు టీడీపీ టికెట్ ఫిక్స్ అని సంబరపడ్డారు ధర్మవరం తమ్ముళ్లు.. టికెట్ దక్కకపోయినా అక్కడ బీజేపీ విజయంలో పరిటాల శ్రీరామ్ కీరోల్ పోషించారు.ఇక అధికారంలోకి వచ్చిన తరువాత పరిటాల శ్రీరామ్ కి రాష్ట్రస్థాయిలో ఏదో ఒక పెద్ద పదవి వస్తుందని అభిమానులంతా ఆశించారు. దానికి తగ్గట్టే శాప్ ఛైర్మన్ అంటూ ఊహాగానాలు వినిపించాయి. ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. పొత్తు కోసం ధర్మవరం టికెట్ త్యాగం చేయడం దగ్గరుండి సత్యకుమార్‌ని గెలిపించడం ఆయనకు అడ్వాంటేజ్ గా మారాయని.. ఎమ్మెల్సీ పదవి కన్ఫామ్ అని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఎమ్మెల్సీ కూడా రాకపోవడంతో మరోసారి పరిటాల అభిమానులు ఢీలా పడిపోతున్నారు.పార్టీ కోసం త్యాగం చేసిన పరిటాల శ్రీరామ్‌ని అధిష్టానం పరీక్షిస్తోందని.. ఆయన ఓపికను ఇంకా ఎన్నాళ్ల పరీక్షిస్తారని టీడిపి కార్యకర్తలు నిట్టూరుస్తున్నారు. తమ యువనేతని ఇంకెంత కాలం ఖాళీగా ఉంచుతారని అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఆగ్రహాన్ని బయటికి వెళ్లగక్కలేక లోలోపల దాచుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. చూడాలి మరి పరిటాల శ్రీరామ్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో?

==============================

# సన్నాఫ్ లీడర్స్... రాజకీయాలు

హైదరాబాద్, మార్చి 15

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక విషయాన్ని మాత్రం స్పష్టం చేశాయి. పార్టీ అధినేతల మాట కన్నా వారి కుమారుల మాటే చెల్లుబాటు అయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ నుంచి ముగ్గురిని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అలాగే తెలంగాణలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలోనూ అదే జరిగిందంటున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ మాటనెగ్గిందని చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు యువనేతలు ఇప్పుడు పార్టీలను శాసిస్తున్నారు. అధికారంలో ఉ న్నప్పుడు ప్రభుత్వంలో కీలకంగానూ వ్యవహరించారు.ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో లోకేశ్, కేటీఆర్ లు తండ్రుల నిర్ణయాలను కాకుండా తాము అనుకున్న వారికే ఎమ్మెల్సీ టిక్కెట్లు తెప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు.ఆంధ్రప్రదేశ్ లో మూడు ఎమ్మెల్సీ పోస్టులకు కాను తెలుగుదేశం పార్టీలో ముప్పయి మంది వరకూ పోటీ పడ్డారు. అందులో సీనియర్ నేతలున్నారు. గత ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని శిరసావహించి టిక్కెట్లు రాకపోయినా పార్టీ విజయం కోసం పనిచేసిన వారు కూడా ఉన్నారు. దేవినేని ఉమామహేశ్వరరావు, వర్మ, వంగవీటి రాధా ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాంతాడంత ఉంది. అయితే చివరకు ఎమ్మెల్సీగా నిన్న మొన్నటి వరకూ ఉన్న బీటీ నాయుడుకు తిరిగి పదవి రెన్యువల్ చేశారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన బీద రవిచంద్ర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కావలి గ్రీష్మ పేర్లుతెరపైకి రావడం వెనక లోకేశ్ ఉన్నారని పార్టీలో చెబుతున్నారు. బీద రవిచంద్ర తొలినుంచి పార్టీకి మద్దతుదారుగా ఉండటం, లోకేశ్ కు సన్నిహితుడిగా ముద్రపడటం వంటివి బలమయ్యాయి. గ్రీష్మ కూడా మహానాడులో చేసిన ప్రసంగం కూడా ఆమెకు పదవి తెచ్చిపెట్టాయంటున్నారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ ఇదే జరిగిందంటున్నారు. పార్టీలో కేసీఆర్ నిర్ణయాలకు తిరుగుండదు. అయితే ఎమ్మెల్సీ ఎంపికలో కేటీఆర్ తన మాట చెల్లాల్సిందేనని పట్టుబట్టారని తెలిసింది. తమకున్న బలాన్ని బట్టి ఒకే ఒక స్థానం దక్కుతుంది. అయితే మహమూద్ అలి, సత్యవతి రాథోడ్ పేర్లను కేసీఆర్ పరిశీలించారు. రెండు సామాజికవర్గాలు బలమైనవి కావడంతో వారిలో ఒకరికి ఇవ్వాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. ఈ విషయాన్ని బయటకు కూడా చెప్పారట. అయితే కేటీఆర్ మాత్రం తన సన్నిహితుడు దాసోజు శ్రావణ్ కు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి మరీ తెప్పించుకున్నారని తెలిసింది. దాసోజు శ్రావణ్ పేరును గతంలో గవర్నర్ తిరస్కరించడంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కలేదు. దీంతో శ్రావణ్ కు ఇవ్వాల్సిందేనని గట్టిగా కేటీఆర్ కూర్చుని మరీ తన సన్నిహితుడికి టిక్కెట్ తెప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల్లో తనయుల ప్రభావం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో జరిగిందంటున్నారు.

# పెళ్లి కోసం నానా తంటాలు
# కులాంతర వివాహాలకు యత్నాలు

విజయవాడ, మార్చి 15, (న్యూస్ పల్స్)

తెలుగు రాష్ట్రాల్లో ఓ తరానికి పెళ్లి అనేది పెద్ద సమస్యగా మారిపోయింది. ఏపీ, తెలంగాణల్లో కొన్ని కులాల్లో పెళ్లి చేసుకోడానికి ఆడపిల్లలు లేకపోవడంతో కులాంతర వివాహాలకు సైతం సై అంటున్నారు. దీంతో ఇదే అదనుగా నకిలీ ముఠాలు చెలరేగిపోతున్నాయి. తాజాగా జరిగిన ఓ ఉదంతంతో పోలీసులు, న్యాయవాదులు తలలు పట్టుకున్నారు.విజయవాడ శివార్లలోని గ్రామానికి చెందిన ఓ యువతికి నగరంలోని పాతబస్తీ ప్రాంతానికి చెందిన యువకుడితో వివాహం జరిగింది. వారికి మూడున్నరేళ్ల వయసు ఉన్న కుమార్తె కూడా ఉంది. కోవిడ్‌కు ముందు వరకు యువకుడు కుటుంబ వారసత్వంగా వచ్చిన వ్యాపారాలు చేసేవాడు. కోవిడ్ కు కొద్ది నెలల ముంద వ్యాపారాల్లో అంతగా లాభాలు రావడం లేదంటూ యువతి భర్తపై ఒత్తిడి చేసి దుస్తుల వ్యాపారం ప్రారంభించింది.విజయవాడ శివార్లలోని కొండపల్లిలో ఏర్పాటు చేసిన దుస్తుల షోరూమ్ నిర్వహణ కోసం సొంత డబ్బుతో పాటు అధిక వడ్డీలకు అప్పులు చేశారు. డబ్బు విషయాల్లో భర్తను పెట్టేశారు. ఈలోగా కోవిడ్ రావడంతో వ్యాపారం కాస్త దివాళా తీసింది. వ్యాపారాల కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి. ఈ క్రమంలో భార్యా భర్తల మధ్య విభేదాలు మొదలయ్యాయి. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లి పోయింది. వ్యాపారం కోసం ఆమెకు అప్పులిచ్చిన కాల్ మనీ బ్యాచ్ గత ఏడాది జూన్‌లో డబ్బు కోసం ఓ కొత్త పథకం చెప్పి ఆమెను ఒప్పించారు.విజయవాడలో ఆర్గనైజ్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలు కొంత కాలంగా పెళ్లిళ్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నాయి. నల్గొండ జిల్లాలో సంపన్న కుటుంబానికి చెందిన ఓ యువకుడికి 30 దాటినా పెళ్లి కావడం లేదు. ఆంధ్రా, తెలంగాణలో ఎక్కడ అమ్మాయి ఉన్నా ఎదురు కట్నం ఇచ్చి చేసుకుంటానని బ్రోకర్లకు చెప్పాడు. సంబంధం కుదిరిస్తే రూ.5లక్షల కమిషన్ ఆఫర్ చేశాడు.అది కాస్త విజయవాడలో ఆర్థిక నేరాలకు పాల్పడే ముఠాకు చేరింది. దీంతో అప్పుల పాలైన విజయవాడకు చెందిన వివాహితను పెళ్లి డ్రామాకు ఒప్పించారు. పెళ్లి చేసుకుని ఏడాక సొకు చెప్పి వచ్చేస్తే లక్షన్నర ఇస్తామని యువతిని ప్రలోభ పెట్టారు. ఆర్థిక ఇబ్బందులు తీరుతాయని వారి ప్రతిపాదనకు యువతి సై అంది.గత ఏడాది విజయవాడలోనే పెళ్లి చూపులు కూడా ఏర్పాటు చేశారు. నల్గొండ యువకుడు తన బంధువులతో కలిసి రావడం, యువతి నచ్చడంతో పెళ్లికి సై అన్నాడు. యువతికి తల్లిదండ్రులు లేరని చెప్పడంతో ఎగిరి గంతేశాడు. గత ఏడాది జూన్‌లో నల్గొండలో అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. పెళ్లైన రెండు మూడు రోజులకు యువతి తనకు అప్పులు ఉన్నాయని చెప్పడంతో వాటిని తాను తీరుస్తానని చెప్పి రూ. 7లక్షలు ఆమెకు ఇచ్చాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు యువతి హైదరాబాద్ వెళ్లిపోయింది.హైదరాబాద్ వెళ్లిన యువతి తిరిగి నల్గొండలో ఉ ంటున్న భర్త దగ్గరకు రాక పోవడంతో అతను అనుమానించి ఆరా తీశాడు. దీంతో ఆమెకు అప్పటికే పెళ్లై నాలుగేళ్ల కుమార్తె కూడా ఉందని, భర్తకు దూరంగా ఉంటున్నట్టు తెలియడంతో తనతో కాపురానికి రావాలని ఆమెను ఒత్తిడి చేశాడు.నల్గొండ యువకుడి దగ్గర లక్షలు వసూలు చేసిన యువతి ఆ తర్వాత మరో యువకుడి దగ్గరకు చేరుకునేందుకు సిద్ధం అయ్యాడు. విశాఖ నుంచి గంజాయి రవాణా చేస్తే మంచి కమిషన్ ఇస్తానని ఆఫర్ చేశాడు. ఈ క్రమంలో గంజాయి రవాణా చేస్తూ కొద్ది నెలల క్రితం విశాఖ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడింది. దీంతో రెండు నెలలు జైల్లో ఉండాల్సి వచ్చింది.ఈ క్రమంలో ఆ యువతి కోసం ఆమె మొదటి భర్త, రెండో భర్త వెదుకులాట ప్రారంభించారు. ఈలోగా ఆమెకు అప్పులిచ్చిన కాల్‌మనీ ముఠా బెయిల్‌పై ఆమెను బయటకు తీసుకొచ్చింది.ఈ క్రమంలో యువతి చేతిలో మోసపోయిన నల్గొండ యువకుడు పెళ్లి సంబంధం తీసుకొచ్చిన మధ్యవర్తుల్ని నిలదీయడంతో కొత్త డ్రామా మొదలైంది. మరోవైపు యువతి మొదటి భర్త తన భార్యను ఈ కేసు నుంచి కాపాడాలంటూ న్యాయవాదుల్ని ఆశ్రయించాడు. ఈ క్రమంలో యువతి వెనుక డ్రామా నడిపిన ముఠా ఇదే తరహాలో పెళ్లి కాని యువకుల్ని మోసం చేస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది.పెళ్లి కోసం తీవ్ర ప్రయత్నాలు చేసే వారిని గుర్తించి పెళ్లి తంతు నడిపించడం ఆ తర్వాత ఏదొక వంకతో గొడవ పెట్టుకుని అందిన కాడికి తీసుకుని పారిపోవడం చేస్తున్నట్టు గుర్తించారు. పెళ్లి కాకపోతే ఊళ్లో పరువు పోతుందని ముందు, వెనుక ఆరా తీయకుండా పెళ్లిళ్లు చేసుకుంటే ఆ తర్వాత పోలీసులు, కోర్టులు చుట్టూ తిరగాల్సి రావొచ్చు.

# మనందరం సంకల్పించి స్వచ్ఛ గుడివాడను రూపొందించుకుందాం

గుడివాడ మార్చి 15:

ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ ఉద్యోగులు మరియు మెప్మా సిబ్బంది శ్రమదానం చేసి, పార్కులో చెత్తను తొలగించారు.

అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ



ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా ప్రతిరోజు కొంత సమయం ప్లాస్టిక్ నివారిద్దాం అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు.

ముఖ్యంగా అవగాహన లేమితో కొందరికి ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలు పాత అలవాట్లను మార్చుకొని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎమ్మెల్యే రాము అన్నారు.స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు ఎంతో ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో మనందరం భాగస్వామ్యం అవుదామని మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే రామ పులుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్లు అప్పారావు, లావణ్య, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, వద్దాది నాగరాజు, ఎస్కే రబ్బానీ మున్సిపల్ ఉ ద్యోగులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి :రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఏలూరు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం తిరుమల కుంట వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జీలుగుమిల్లి మండలం బి, గంగన్నగూడెంకు కొరసా సత్తిబాబు (35) మృతి చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

# వరంగల్ లో కిలాడీ లేడీ స్కూల్ అమ్మాయిలే టార్గెట్

వరంగల్ మార్చి 15,

పాఠశాల బాలికలనే టార్గెట్ గా ఓ ముఠా అరాచకాలకు పాల్పడుతుంది. బాలికలను కిడ్నాప్ చేసి ఆ తరువాత వారికి చాక్లెట్ల రూపంలో డ్రగ్స్ ఇచ్చి, మానవ మృగాల చేతుల్లో పెట్టి ఆ చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారు. ఇటువంటి కిలాడీ లేడీ ముఠా భాగోతం వరంగల్ లో వెలుగు చూసింది. మిల్స్ కాలనీ పోలీసులు ముఠాలోని ప్రధాన నిందితురాలిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.వరంగల్ మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం ఓ బాలిక కనిపించకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకెళ్లిందని, ఆ తరువాత తనకేం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ ఇచ్చినట్లుగా తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మిల్స్ కాలనీ పోలీసులు యువతితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని పలు కోణాల్లో కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది.హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ వరంగల్, మిల్స్ కాలనీ పరిధిలో నివాసముంటోంది. డ్రగ్స్ కు బానిసైన ఆ లేడీ, తనతోపాటు డ్రగ్స్ కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ఓ ముఠాగా ఏర్పడింది. పాఠశాల బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్ లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహిస్తుంది. పాఠశాలకు వెళ్లివచ్చే సమయాల్లో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి వారికి దగ్గరవుతుంది. ఆ తరువాత బాలికలను కిడ్నాప్ చేస్తోంది.కిడ్నాప్ చేసిన బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్ కు టచ్ లో ఉన్న కస్టమర్లకు అప్పగిస్తోంది. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడ నుంచి తీసుకొస్తుందో అక్కడి వదిలేసి వెళ్లిపోతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉ మ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పక్కజిల్లాలకు కూడా తరలించినట్టు సమాచారం. అయితే, కిలాడీ లేడీ గ్యాంగ్ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు

హైదరాబాద్, మార్చి 15,

డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉ ంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉ ంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం

హైదరాబాద్, మార్చి 15,

బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యే లా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది.గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైర వీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయ ని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్ద లు సమాలోచనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తా రని ప్రచారం కొనసాగుతోంది.ప్రస్తుతం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది.తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది. గెలుపు గుర్రం లాంటి పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే ఈ పీఠంపై కన్నేసిన నేతలు.. ఢిల్లీలోని పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దీనికి తోడు కీలకమైన రాష్ట్రంలో ఎవరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుదనే విషయంలో పార్టీ అధిష్ఠానం సైతం రొటీన్‌గా కొందరిపైనే ఆధారపడకుండా వివిధ మార్గాల ద్వారా నివేదికలు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోందని అంటున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక ఏప్రిల్ మొదటి వారంలో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

## జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తువేయండి

హైదరాబాద్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ శాసనసభా పక్షం స్పీకర్ ని కోరింది. స్పీకర్ పట్ల సీనియర్ శాసన సభ్యుడైన జగదీశ్ రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదు. సస్పెన్షన్ పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరపున వివరణ కానీ, సస్పెన్షన్కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి వివరణ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ పై నిర్ణయాన్ని పునర్ పరిశీలించి సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ కి బీఆర్ఎస్ శాసనసభ పక్షం విజ్ఞప్తి చేసింది. స్పీకర్ ను కలిసిన వారిలో హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, వివేకానంద, గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి వున్నారు.డ

## పటాన్ చెరు మండలం ముత్తంగి లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

సంగారెడ్డి ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి చాక్లెట్స్ ను అమ్ముతున్నాడనే సమాచారంతో మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మిక దాడి చేసారు. 84 గంజాయి చాక్లెట్లు ( 465 గ్రాముల) స్వాధీనం చేసుకున్నారు. - బీహార్ రాష్ట్రానికి చెందిన నితీశ్ కుమార్ (25) ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఓఆర్ఆర్ పక్కన ఉన్న సిల్వర్ బావర్చి హోటల్ లో రాత్రి వేళ వాచ్ మెన్ గా పనిచేస్తూ బీహార్ లో తక్కువ ధరకు చాక్లెట్లు కొనుగోలు చేసి ఇక్కడ వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# సమ్మర్ అంతా 'సన్ డే' స్

హైదరాబాద్, మార్చి 15,

భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు?! బయటకొచ్చారా? మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే? సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాలు నిప్పుల గుండంగా మారిపోయాయి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉ ంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారేతిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో అతినీలలోహిత కిరణాలు తీవ్రత తీవ్రరూపం దాల్చాయి. వాతావరణ కాలుష్యం, ఓజోను పొరకు రంధ్రాలు తదితర కారణాలతో యూవీ ఇండెక్స్ 'అత్యంత ప్రమాదకర కేటగిరీ'లోకి చేరింది. దీంతో కేరళలోని పలు జిల్లాలో ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ జిల్లాలో అతినీలలోహిత కిరణాలు అధికస్థాయిలో ఉన్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పలు ప్రాంతాల్లో ఇది 11 పాయింట్లుగా నమోదైంది. '11' దాటితే అత్యంత ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు లెక్క. యూవీ కిరణాల తీవ్రత పెరిగే కొద్దీ ఓజోన్ పొర మందం తగ్గుతుంది. మనుషుల్లో చర్మ సంబంధిత సమస్యలు, కళ్ల రుగ్మతలకు కారణమవుతాయి. చర్మ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, మత్స్యకారులు, వాహనదారులు, పర్యాటకులు, చర్మ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు నేరుగా అతినీలలోహిత కిరణాల బారినపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు నూలు దుస్తులు, గొడుగులు, టోపీలు, కంటి అద్దాలు వంటివి ధరించాలని సూచించింది.

## మరణాన్ని సైతం చిరునవ్వుతో స్వీకరించిన వ్యోమగామి కల్పన చావ్లా -నేడు ఆమె జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



1997 లో అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా అంతరిక్ష యానం చేసిన మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. అప్పుడీమె 376 గంటల పాటు అంతరిక్షంలో గడిపారు. భూమి చుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మిలియన్ మైళ్ళు అంతరిక్ష యానం చేశారు. కల్పన అంటే సంస్కృతం లో అర్థం "ఊహ". ఈమెకి ఆకాశంలో విహరించాలనే అభిరుచి, విమాన చోదకంలో మార్గదర్శక పైలట్ మరియు వ్యాపారవేత్త అయిన జే.ఆర్.డి.టాటా నుంచి వచ్చింది. రెండవసారి అంతరిక్ష యానాన్ని చేసే అవకాశం కూడ ఆమెకు లభించింది. 2003, జనవరి 16 న ఎస్‌టిఎస్-17 కొలంబియా స్పేస్ షటిల్ లో 16 రోజుల అంతరిక్ష పరిశోధనకు అంతరిక్షంలోకి వెళ్లడానికి నిర్ణయం జరిగింది. 2003, జనవరి 16 న రెండోసారి అంతరిక్షం లోకి వెళ్ళే ముందు కల్పనా చావ్లా విలేకరులతో మాట్లాడారు. "భారతదేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి.టాటా యే నాకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నా" అని చెప్పారు. భారత మహిళలకు మీరిచ్చే సందేశమేమిటని అడిగితే..... "ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలనుకోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవించాలి" అని చెప్పారు. కొలంబియా వ్యోమనౌక విపత్తు ఫిబ్రవరి 1, 2003 లో చనిపోయిన ఏడుగురి బృందం లో ఈమె కూడా ఒకరు. కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లోపుట్టారు.తండ్రి బనారసీలాల్ చావ్లా .సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని రగిలించాయి.పంజాబ్ ఇంజరీరింగ్ కాలేజీ లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్" లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984 లో పొందారు.1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్ .డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు.ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు. చావ్లా పోయింతర్వాత పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీ లోని ఆడపిల్లల హాస్టల్ కు కల్పనా చావ్లా అని పేరు పెట్టారు. నాసా ఒక సూపర్ కంప్యూటర్ ని కల్పనా కి అంకిత మిచ్చింది.

# నామినేటెడ్ రేసు..

## ఒక్కో పదవికి 48 మంది పోటీ

విజయవాడ, మార్చి 15, (న

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అ ధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోంది. నామినేటెడ్ పదవుల కోసం ఆశావహులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే తమకు పదవులు ఇవ్వాలంటూ.. ఆశావహులు దరఖాస్తులు సైతం చేసుకున్నారు. 1 నామినేటెడ్ పోస్టుకు 46మంది పోటీ పడుతున్నారు. ఇదీ.. ఏపీలో నామినేటెడ్ పోస్టుల కోసం నేతలు పోటీ పడుతున్న తీరు. ఇప్పటికే 62 కార్పొరేషన్ పోస్టులు భర్తీ అయ్యాయి. వీటిని కూటమి నేతలు 49, 10, 3 చొప్పున పంచుకున్నారు. అంటే కూటమిలో అతి పెద్ద పార్టీ అయిన టీడీపీకి 49 పోస్టులు, జనసేనకు 10 పదవులు, బీజేపీకి 3 పోస్టులు దక్కాయి. ఇక 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డ్స్‌లో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అంటే 1314 పోస్టులు ఉన్నాయి. వీటికోసం ఏకంగా 60 వేల అప్లికేషన్లు వచ్చాయట. అంటే నామినేటెడ్ రష్ నెక్ట్స్ లెవెల్ అంటున్నాయి రాజకీయ వర్గాలు.నామినేటెడ్ పోస్టులకు కావాల్సిన అర్హతలు.. పార్టీ కోసం అన్ని రకాలుగా కష్టపడ్డవాళ్లు.. ఇక వాళ్లను గుర్తించేదెలా? ఈ బాధ్యతను పార్టీలోని సీనియర్లు, మంత్రులకు అప్పగించారు సీఎం చంద్రబాబు. ఇక నామినేటెడ్ పదవుల భర్తీకి జూన్‌ని టార్గెట్‌గా పెట్టారు. కానీ నామినేటెడ్ పదవుల భర్తీలో ఆలస్యం అవుతోందని ఆశావహులు వాపోతున్నారు. ఇక నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడానికి చంద్రబాబు తీవ్ర కసరత్తులు చేస్తున్నారు. అయితే ఆ పదవులకు తగిన పేర్లను అందించడంలో కొంతమంది నేతలు జాప్యం చేస్తుండడంతో.. వెయిటింగ్ లిస్టుతో వెయిటింగ్ టైమ్ కూడా పెరిగిపోతోందంటున్నాయి పార్టీ వర్గాలు.ఇక టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో జరిగిన తాజా టెలి కాన్ఫరెన్స్‌లో.. పార్టీ కోసం కష్టపడ్డవారి పేర్లను సిఫార్సు చేయాలని సీనియర్ నేతలకు సూచించారు చంద్రబాబు.. 21 ప్రధాన దేవాలయాలకు చైర్మన్‌లను నియమిస్తామన్నారు బాబు. ఇప్పుడు పదవులు రాని వారికి రెండేళ్ల తర్వాత ఇస్తామని భరోసా ఇచ్చారు. పదవులు రావడానికి షరతులు వర్తిస్తాయంటూ చంద్రబాబు చెప్పారు.పదవుల కోసం 60వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిని నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు సీఎం చంద్రబాబు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు. రెండేళ్ల పదవీకాలం ముగిశాక మిగిలినవారికి కూడా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే పదవులు తీసుకున్నవారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నామన్న బాబు.. ప్రతిపక్షంలో ఉన్నట్లే ఇప్పుడు హుందాగా వ్యవహరించాలని నేతలకు సూచించారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాని చంద్రబాబు హామీనిచ్చారు.

## పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు రావాలి

**ప్రజల్లో చైతన్యం కోసం మంగళగిరి నియోజకవర్గంలో డోర్ టూ డోర్ ప్రచారం**

**స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం**

**మంగళగిరిలోని ఎకో పార్క్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్**

**పార్క్‌లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి**

**పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి, ఘనంగా సత్కరించిన మంత్రి**

మంగళగిరిః

పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా.. తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా... తనకు ఇద్దరు పిల్లలు ఉ న్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉ ందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా.. చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్ లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా.. ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్ కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం. అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1 నిలబెడతామని అన్నారు.

ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అధ్యయనోత్సవాలకు ఏర్పాట్లు

ఖమ్మం, మార్చి 15, (

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మో?త్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆలయ ఈవో రమాదేవి విడుదల చేశారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, అంకురార్పణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేరోజు కల్పవృక్ష వాహనంలో స్వామివారికి ప్రత్యేక సేవ నిర్వహిస్తారు.మార్చి 31న తిరువీధి సేవ, ఏప్రిల్ 1న కూడా తిరువీధి సేవ కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 2న గరుడ పటలేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, హనుమంత వాహన సేవ ఉంటుందని ఈవో రమాదేవి చెప్పారు. 5న ఎదుర్కోలు వేడుక నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా మండపంలో కన్నుల పండువగా సీతారామ కల్యాణం ఉంటుందని అన్నారు. అదే రోజున భక్తులు శ్రీరామ దీక్షలు తీసుకుంటారన్నారు. ఇక కల్యాణం మరుసటి రోజు అంటే 7న మహా పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న సదస్యం, 9న తెప్పోత్సవం, చోరోత్సవం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పుష్పయాగంతో రామయ్య బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలుకనున్నట్లు ఈవో రమాదేవి వెల్లడించారు.రామయ్య బ్రహ్మో?త్సవాల నేపథ్యంలో మార్చి నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు నిత్య కల్యాణాలు ఉండవని ఈవో రమాదేవి ప్రకటించారు. మార్చి 30 నుంచి వచ్చే నెల 21 వరకు స్వామివారికి పవళింపు సేవలు కూడా ఉండవన్నారు. మే 3న భక్తులు శ్రీరామ దీక్షలను విరమిస్తారని చెప్పారు. అదే రోజున రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 4న సీతారామ పట్టాభిషేకం ఉంటుందని.. బ్రహ్మోత్సవాల తరుణంలో సంధ్యా హారతి వేడుక కూడా ఉ ండదన్నారు. ప్రతి రోజు తిరువీధి సేవలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ పరిసరాల్లో 3.78 లక్షల ఎస్ఎఫ్‌టీ సామర్థ్యంతో తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఏడు చోట్ల 60 తలంబ్రాల కౌంటర్లు, 5 చోట్ల 19 ప్రసాదాల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు.

## వచ్చే నెల 15న అమరావతికి ప్రధాని మోదీ

విజయవాడ

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారైంది. రాజధాని పున:ప్రారంభ పనులకు ఏప్రిల్ 15న ఆయన హాజరుకానున్నారు. రూ. లక్ష కోట్ల అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున రాజధాని పనులు ప్రారంభించి మూడేళ్లలో ముగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## రైతు సహాయం ఇవ్వాలని కాంగ్రెస్ ధర్నా

నగరి

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20 వేల రూపాయలు సాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం ఉదయం నగరి నియోజకవర్గం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు

## నియోజకవర్గాల పునర్విభజన
## సీనియర్ నేత జానా తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భేటీ

హైదరాబాద్

జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన పై ముందస్తుగా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని గత క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలోని అన్ని పార్టీలతో మాట్లాడాలి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు, సీనియర్ నేత జానారెడ్డిలకు సీఎం సూచించారు. ఆ సూచనలో భాగంగా ఇప్పటికే రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా శనివారం సీనియర్ నేత జానారెడ్డి తో వారి నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని పార్టీల నాయకులతో సంప్రదించి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడంలో భాగంగా శనివారమే అన్ని పార్టీల నాయకులతో ఫోన్లో మాట్లాడి .. ఎవరికి ఇబ్బంది లేని వేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లేదా పూలే ప్రజా భవన్ అనే అంశాలు వారితో చర్చించి ఖరారు చేయాలని నిర్ణయించారు.

## ఫార్ములా ఈ రేసు పెమెంట్ తీరు తప్పు
## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్ ను హైదరాబాద్ లో నిర్వహించటాన్ని తాము ఎప్పుడూ తప్పు పట్టలేదు. పేమెంట్ జరిగిన తీరును తప్పు పట్టామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పేమెంట్ ప్రాసీసర్ సరిగా లేనప్పుడు ఫార్ములా ఈ రేస్ ను ఎలా కొనసాగిస్తాం. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ 2025 పోటీలు జరుగుతాయి. హైదరాబాద్ వేదికగా మే నెలలో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలు జరుగుతాయి. దాదాపు 140 దేశాలు పాలుపంచుకుంటాయని అన్నారు

## అసెంబ్లీలో సీఎం ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్ పార్టీ

హైదరాబాద్

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని బీఆర్ఎస్ పార్టీ బహిష్కరించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మార్చురీకి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఖండించింది. రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసింది.

## బీజేపీ ఎమ్మెల్సీల ప్రత్యేక పూజలు

శనివారం ఉదయం భాగ్యలక్ష్మి ఆలయం, చార్మినార్, హైదరాబాద్ వద్ద నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు అంజి రెడ్డి, కొమరయ్య ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నేతలు చింతల రామచంద్ర రెడ్డి, ఔషూా ప్రభాకర్, ఔ. రామచందర్ రావు, పాయల్ శంకర్, వెంకట్ రమణ రెడ్డి తదితరులు హజరయ్యారు.

## బీఆర్ఎస్ నిరసన సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

సూర్యాపేట

మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

==========================

# కోట్లు ఖర్చు పెడుతున్నా... జాడ ఏదీ

మహబూబ్ నగర్, మార్చి 15,

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుత ?లిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడింది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిధిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది దీంతో పాటు కార్మికుల మృతదేహాలున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితులున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోలో స్పేస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరంతరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు.ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది.డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి. గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌లను కూడా టన్నెల్ లోపలికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు.ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్‌లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడుగురి కార్మికుల జాడ కనిపెట్టేందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 12 రకాల సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.

# ప్రతిపక్ష పాత్ర పోషించే ఉద్దేశ్యం లేదా...


హైదరాబాద్, మార్చి 15,

అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తానని పార్టీ వర్గాలతో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీకి డుమ్మాకొట్టారు? రెండు సార్లు పవర్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో విపక్షాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిన గులాబీ బాస్.. ఇప్పుడు ప్రతిపక్షనేత పాత్ర పోషించడానికి వెనకాడుతున్నారు .. గత బడ్జెట్ సమావేశాల్లో వ్యహరించినట్లు ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు.. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారా? లేదా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇటీవల బీఆర్ఎస్ వర్గాల ముందు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని కేసీఆర్ ప్రకటించినట్లు ప్రచారం జరిగింది.. దానికి తగ్గట్లేఅసెంబ్లీ సమావేశాల ముందు రోజు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారు..సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్?.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తనపార్టీ సభ్యులకు కేసీఆర్ దిశా నిర్ధేశం చేశారంట.దాంతో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు స్టార్ట్ అయినప్పటి నుంచి కేసీఆర్‌పైనే అందరి దృష్టి పడింది. అనుకున్నట్లే సభకు హాజరైన గులాబీబాస్ గవర్నర్ ప్రసంగం రోజున సభలో కనిపించారు. ఆరు నెలల తర్వాత సభకు వచ్చిన కేసీఆర్ ?ప్రతిపక్ష నేత హోదాలో బీఏసీ సమావేశానికి హాజరుకాలేదు..రెండవరోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం జరిగినా కేసీఆర్ డుమ్మా కొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ క్రమంలో సభా ప్రాంగణంలో ఎవరిని కదిపినా కేసీఆర్ అసెంబ్లీ హాజరుపైనే చర్చ నడుస్తుంది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు.. బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ మాట్లాడతారని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆయన అసలు అసెంబ్లీకే హాజరుకాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలి శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ సభకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీకి వచ్చి వెళ్లిన ఆయన గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లో కూడా ఒక్క రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు. ఆయన ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారని పెద్దఎత్తున బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై.. రెండోరోజు సభకు రాకుండా ఆయన ముఖం చాటేశారు. అయితే ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంగా కేసీఆర్ సభకు వచ్చే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తమకు ఈ సారి అధికారం కట్టబట్టలేదనే కోపంతో కేసీఆర్ జనాలపై అలుగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఇప్పటి నుంచే ఆయన ప్రజా సమస్యలపై గళం విప్పితే.. జనం హర్షిస్తారని సూచిస్తున్నారు.ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కేసీఆర్ ను అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని?డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కేవలం అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకుంటారన్న భయంతో ఆరు నెలలకు ఒక సారి వచ్చి వెళ్లడం తప్ప .. ఆయనకు సభలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , అసెంబ్లీ సెక్రటరీకి హస్తం పార్టీ నేతలు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది పరిస్థితి. ఆయినా ఆయన తిరిగి అసెంబ్లీకి డుమ్మా కొట్టడం అటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు పబ్లిక్‌లోనూ విమర్శలపాలవుతోంది.

# భారీగా పెరిగిన భూముల రేట్లు

వరంగల్, మార్చి 15,

వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్ధన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం.మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి.మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే..



1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూతపడింది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ విమానాశ్రయ ఏర్పాటుతో, మామునూరు మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ పెరగడం మాత్రమే కాకుండా, పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ ప్రాంతానికి రాగలవు. దాంతో.. ఇక్కడ సాంకేతిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో భారీ మార్పులు రావడం ఖాయం. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, మామునూరు ప్రాంతం ఆదాయాన్ని పెంచుకోవడం, ఆదాయ మార్గాలు విస్తరించడం, అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రేరణ కాబోతుంది. ఇది కాకుండా.. భవిష్యత్‌లో పరిశ్రమలు, సాంకేతిక కేంద్రాలు, అలాగే ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగి.. ఇక్కడ వ్యాపార వాతావరణం మరింత పోటీగా మారనున్నాయి.

========================

## బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్

హైదరాబాద్

శనివారం నాడు) అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ ఉత్సవాల కోసం రూ.2 కోట్లు కేటాయించింది. అప్పట్లో మీ పార్టీ ఈ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేసింది. తీరా అధికారంలోకి వచ్చాకా మీరేం చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి 2023 వరకు ఒక్కసారి కూడా కాకతీయ ఉత్సవాలను నిర్వహించలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైంది. తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంటుంది. అనుభవం కలిగిన వ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అసత్యాలు మాట్లాడకుండా... రాష్ట్రాభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు..

## తెలంగాణ గీతాన్ని ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ తో రూపోందించారు
## శాసనమండలి లో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్

జయహే జయహే తెలంగాణ గీతం పై ఆంధ్ర మ్యూజిక్ డైరెక్టర్ తో పాట రూపొందించడం ఎవరికి అర్థం కాని విషయం. మన దగ్గర మ్యూజిక్ డైరెక్టర్ లేనట్టు ఆంధ్రవారితో రూపొందించడం సోషల్ మీడియాలో అభ్యంతరం వ్యక్తం అవుతోందని ఎమ్మెల్సీ కవిత అలన్నారు. . తెలంగాణ తల్లిని ఉద్యమ సమయంలో వేలాదిగా పెట్టుకున్నము ఆ తెలంగాణ తల్లికి గెజిట్ లేదు , జీవో లేదని తెలంగాణ తల్లిని మాములు తల్లిని చేశారు. బతుకమ్మ , బోనం ఉంటేనే ఒక ప్రత్యేకత. ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా చేశారు మెజార్టీ ప్రజలు ఒప్పుకోవడం లేదు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని జైలు గోడలు మీద రాసిన గొప్ప కవి స్వతంత్ర సమరయోధులు. దాశరతి శతజయంతి ప్రభుత్వం నిర్వహించాలి. 2కోట్ల 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది అన్నారు ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ పాలన వల్లనే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నది. కాళేశ్వరం ద్వారా ప్రతి చెరువును నింపినం. 20 వేల కోట్ల రుణమాఫీ చేసాం అన్నారు ఎన్నికల ముందు ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటికి అప్పు తీరక సంపూర్ణ రుణమాఫీ జరగక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 500 బోనస్ ఇచ్చామని అన్నారు ఎక్కడికి పోయిన ప్రతి రైతు బోనస్ మీద మాట్లాడాలని నా దృష్టికి తెస్తున్నారు. నాగార్జున సాగర్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పెట్టుబడులపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలి. ఎల్ఆర్ఎస్ కట్టవద్దని చెప్పి ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టమని చెబుతున్నారు మరోవైపు హైడ్రా తో విధ్వంసం చేస్తున్నారు.. బడ్జెట్ సమావేశాలు సమయం పెంచాలి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు కావున తెలంగాణ ప్రజల మనోభావాలను అనుగుణంగా నడ్చుకోవడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మైనార్టీ లకు మంత్రులు ఉండేవారు ఈ క్యాబినెట్ లో ఎవరు లేకపోవడం బాధాకరమని అన్నారు.

## ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ

తాండూర్

మనకు నిత్య జీవితంలో ఎదురయ్యే సకల సమస్యలకు చదువే సర్వరోగ నివారిణి అని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు. ఈ మేరకు శనివారం తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయితీ లోని బెజ్జల గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారి వారి వ్యాపారాలు చూసుకుంటూనే ఆదివాసి గ్రామాల ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చిన రాబిన్ హుడ్ ఆర్మీ యన్.జి.ఓ స్నోమ్యాన్ ప్రాజెక్ట వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పించినప్పటికీ మన పిల్లలను చదువుకు దూరంగా ఉంచడం సరికాదని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. ఈ దేశ మూలవాసులు ఆదివాసులేనని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీలకు ఉన్న చరిత్ర ఎంతో చారిత్రాత్మకమైనదన్నారు. మన ఆదివాసి గూడాల నుండి చైతన్యవంతుడైన కొమరం బీమ్ ను ఆదర్శంగా తీసుకొని మన పిల్లలను ఎదగనివ్వాలన్నారు. పదవ తరగతి నుండి పై చదువులకు కూడా వసతిగృహాలు అందుబాటులో ఉన్నాయి. కనుక ఉద్యోగం వచ్చేవరకు వారిని చదవమని ప్రోత్సహించాలన్నారు. ఒక గ్రామంలో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉ ంటే ఆ ప్రభావం ఆ గ్రామం పైన కాకుండా చుట్టుపక్కల గ్రామాల పైన కూడా పడుతుందన్నారు. భవిష్యత్తులో ఈ గ్రామాల నుండి ప్రభుత్వ ఉద్యోగులు రావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా ఇక్కడి ఎస్ఐ, సిఐలు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ గ్రామాల్లో చదువులో రాణిస్తున్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని ఆయన సూచించారు.అంతకుముందు ఆదివాసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలనిసూచించారు.ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని ,గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన పోలిసులకు తెలియజేయాలన్నారు.

# 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..!

లసుల్తానాబాద్ రూరల్, మార్చి 15: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో అక్రమంగా తరలిస్తున్న 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. గురువారం తమకు పక్కాగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పెద్దపల్లి మండలం బందారి కుంట, సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామాల్లో ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బందితో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ తనిఖీ చేశారు.

ల%ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి



రాజేందర్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో నిల్వ ఉన్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం, పెద్దపల్లిలోని బందారి కుంట వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకున్నామన్నారు. 65 క్వింటాళ్ల రేషన్ బియ్యంతోపాటు ఆ బియ్యం తరలించడానికి ఉపయోగిస్తున్న ఆటో సీజ్ చేశామన్నారు. సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి, ఆటోను పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పని చేస్తున్న ఇతర కార్మికులపై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు- 2016 ప్రకారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని రాజేందర్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తహశీల్దార్లు రవీందర్, మహేష్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించని మొండిబకాయిదారులపై కఠిన చర్యలు

కోరుట్ల, మార్చి 15

ఆస్తి పన్ను చెల్లించని మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్( అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లతో ఆస్తి పన్ను , ఎల్ఆర్ఎస్ ఫీజు వసుళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పర్యటించిన కలెక్టర్ పలు షాపింగ్ మాల్ లో అత్యధిక ఆస్తి పన్నులు బకాయిపడ్డా షాప్ యజమానులతో మాట్లాడారు. రెండు రోజుల్లోగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించనిచో షాపులు సీజ్ చేస్తామని



హెచ్చరించారు. పట్టణ ప్రజలు మార్చి 31 లోగా ఆస్తి పన్ను చెల్లించి పట్టణ పురోభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటి వరకు కోరుట్ల పట్టణంలో 80 శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

గడువులోపు 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడమే లక్ష్యంగా అధికారులు పటిష్ట కార్యచరణ రూపొందించాలని పేర్కొన్నారు. ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ వినియోగించుకొని ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. ఫీజు చెల్లించిన వెంటనే సర్టిఫికెట్స్ జారీ చేస్తామని చెప్పారు. వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా?:

మధిర, మార్చి 15 ఆరు గ్యారెంటీలపై ప్రశ్నించినందుకే ఉద్దేశపూర్వకంగా జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారని, ఇది అత్యంత దారుణమైన విషయమని ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మధిర పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ ద్వారా అమలు చేయని ఆరు హామీలను అమలు చేసినట్లుగా చెప్పించిందని, దీనిపై ప్రశ్నించినందుకే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కటికల సత్యనారాయణరెడ్డి, యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్, వేమిరెడ్డి పెదనాగిరెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, కొత్తపల్లి నరసింహారావు, షేక సైదా, అబ్దుల్ ఖురేషి, కోట కోటేశ్వరరావు, వీ ఆవుల గోపి, సంపసాల కొండ, ఒరుగంటి విజయ్, షేక్ జాన్‌సైదా, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

# కానరాని కనీస వసతులు..

కలెక్టరేట్, మార్చి 15 చిన్నారులకు చిరుప్రాయంలోనే విద్యపై మక్కువ కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు మూలాధారంగా ఉండాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. సొంత భవనాలతో పాటు అద్దె భవనాల్లో కూడా కనీస వసతులు కానరాకపోవటంతో చిన్నారులు వచ్చేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను పంపేందుకు సంశయిస్తున్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు సైతం ఈ



కేంద్రాల్లోకి వచ్చే పౌష్టికాహారం తీసుకునేందుకు ససేమిరా అంటున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో, ఎన్నో ప్రయోజనాలు చేకూర్చాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు కరీంనగర్ జిల్లాలో అనేక చోట్ల బోసిపోతూ దర్శనమిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఓవైపు అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూ ఆంగ్ల మాధ్యమంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు వసతుల కల్పనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. సొంత భవనాల నిర్మాణం చేపడుతున్నామని ప్రభుత్వం పేర్కొంటున్నా, ఉన్న వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

జిల్లాలోని అత్యధిక శాతం సెంటర్లలో మరుగుదొడ్లు లేక, తాగునీటి వసతులు కానరాక, విద్యుత్ సరఫరా సైతం లేకపోవడంతో చిన్నారులతోపాటు కేంద్రాల్లో పౌష్టికాహారం తీసుకునేందుకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 777 సెంటర్లు ఉండగా, వీటిలో 307 మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి.

2001 ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా, మరో 259 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో 125 కేంద్రాలకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. 87 కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యాలు కొరవడగా, మరో 100 సెంటర్లలో మరుగుదొడ్లు లేక ఒంటికి, రెంటికి కూడా వెళ్లేందుకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం ఇళ్లలోకి తీసుకెళ్లకుండా అక్కడే తినాల్సి రావడంతో, తాగునీళ్లు కూడా తమ వెంట తీసుకెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా బోధనకు నిలయాలుగా, ప్రీ ప్రైమరీ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతామంటూ ప్రకటనలు చేసింది. సౌకర్యాల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే మహిళ, శిశు సంక్షేమ శాఖ జిల్లా యంత్రాంగం జిల్లా నుంచి పంపింది. అయితే అది మూలకు పడగా మరోసారి పంపాలని ఆదేశాలు రావటంతో తాజాగా రూ.1.35 కోట్లతో రూపొందించిన నివేదిక అనుసరించి, ప్రతిపాదనలు పంపినట్లు సంక్షేమ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రతిపాదనలకు కూడా మోక్షం లభించేనా? లేక మరోసారి అటకెక్కేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మార్చిలోనే ఎండలు మండుతుండగా, వసతులు లేని కేంద్రాల్లోకి వస్తున్న వారి బాధలు వర్ణనాతీతంగా మారుతున్న తుత పరిస్థితుల్లో, కేంద్రాలకు సంఖ్య భారీగా తగ్గిపోయే అవకాశాలు ఉంటాయని అంగన్‌వాడీ టీచర్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కనీస సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు సత్వరమే మంజూరు చేసి, పనులు ప్రారంభిస్తే తప్ప కేంద్రాల్లో తగ్గే సంఖ్యను అడ్డుకోలేమని, అంగన్‌వాడీ టీచర్లు పేర్కొంటుండటం గమనార్హం.

# మంత్రి పొన్నం వస్తే.. చర్చకు సిద్ధమే:

సిరిసిల్ల రూరల్, మార్చి 15

: సర్పంచ్ ఎన్నికల్లో తనకు డబ్బులు ఇచ్చారన్న ఆరోపణలపై మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చకు రావాలని, తాను కూడా సిద్ధమే అని బీఆర్ఎస్ సీనియర్ నేత, సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు ( అన్నారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. తంగళ్లపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత 10 రోజులుగా జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 15 సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమేనని, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా రావాలని సవాల్ విసిరారు. 12 ఏండ్ల క్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తనకు పొన్నం ప్రభాకర్ డబ్బులు ఇచ్చారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారని, వాటిని ఇప్పటికే ఖండించానని, ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నేతలు తనపై వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వచ్చి తనకు డబ్బులు ఇచ్చినట్లు చెబితే, దేనికైనా సిద్ధమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అంటే తమ గౌరవం ఉందని, తనకు వీలుకాకుంటే, పొన్నం ప్రభాకర్ వద్దకే వస్తామని చెప్పారు.



హుస్నాబాద్ అయినా సరే, హైదరాబాద్ అయినా సరే సమయం చెబితే వస్తానని పేర్కొన్నారు. తమ నాయకుడు కేటీఆర్‌ను కించపరుస్తూ వ్యాఖ్యలు చేస్తనే, దీటుగా స్పందించామని పేర్కొన్నారు. జరుగుతున్న పరిణామాలన్నింటికీ కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి కారణమని, ఆయనే బాధ్యతవహించాలని మరోసారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేత కేకే, కాంగ్రెస్ నేతలు తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కుర్మా రాజయ్య, కొయ్యడ రమేష్, ఆత్మకూరి చంటి, గుండు ప్రేమ్ కుమార్, సిలువేరి చిరంజీవి, గొడిసెల ఎల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, అమర్ రావు, మల్లారాపు నరేష్, తదితరులు ఉన్నారు.

# మార్చురీకి పోయేది.. స్ట్రెచర్ ఎక్కేది



మానకొండూర్ రూరల్, మార్చి 15 రాబోయే రోజుల్లో మార్చురికీ పోయేదీ, స్ట్రెచర్ ఎక్కేదీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఎద్దేవా చేశారు. దేశంలో బలహీనమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని, ఆయన ఎప్పుడేం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను రేవంత్ రెడ్డి బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే సీఎం రేవంత్ రెడ్డి మున్ముందు కరీంనగర్‌లో ఏ సభ పెట్టినా అడ్డుకుంటామని హెచ్చరించారు. మానకొండూర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పనైపోయిందని, ఆ పార్టీ కంటే బీఆర్ఎస్ చాలా బలంగా ఉందన్నారు.

లరేవంత్ రెడ్డిని ఎవరూ పట్టించుకోవడం లేదని, ఆయన ఏదైనా సభలో, సమావేశంలో మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే అక్కడి నుంచి వెళ్లి పోతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దుర్యోధనుడిగా వ్యవహరిస్తున్నారని, తుపాకీ రాముడు అనే బిరుదును ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. రేవంత్‌రెడ్డి గడిచిన 14 నెలల్లో కేసీఆర్, కేటీఆర్ ఫ్యామిలీని తిట్టుడు తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. చొప్పదండి మండలంలో సాగునీటి కోసం రైతులు ధర్నా చేస్తుంటే, మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల మధు, మానకొండూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# మద్దతు ధరతో పంట కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి : కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి, మార్చి 15

: యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలోఅదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.



పెద్దపల్లి జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల జాబితా, ఇంచార్జీలను ఫైనల్ చేసి మార్చి 3వ వారంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్నీ బ్యాగులు.. మొదలగు సామగ్రికి సంబంధించి నివేదిక అందించాలని ఆదేశించారు.

మార్కెటింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. రైస్ మిల్లుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ డీఎం శ్రీకాంత్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలుండవు

-ఖమ్మం, మార్చి 15

జవాబు: ఎట్టి పరిస్థితుల్లో ఈ వేసవికాలంలో విద్యుత్ కోతలు విధించే అవకాశం లేదు. డిమాండ్‌కు తగినంత విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందుకు సంబంధించి ఇప్పటికే డిమాండ్, సరఫరాకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాం. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందిలేదు. ప్రత్యేక పరిస్థితుల్లో ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు, బ్రేక్‌డౌన్లు ఉంటే తప్ప విద్యుత్‌కు అంతరాయం ఉండదు.

ఖమ్మం జిల్లాలో ఓవరు లోడ్ సమస్యను ఇప్పటికే గుర్తించాం. ఓవరు లోడు ఉన్నచోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను, అవసరం ఉన్నచోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను పెడుతున్నాం. పెరిగిన లోడ్‌కు తట్టుకోవడానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయిని పెంచుతున్నాం. జిల్లాలో ఓవరు లోడు వల్ల ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నాం.

కొత్త లైన్ల నిర్మాణం ఎంతవరకు వచ్చింది?

ఖమ్మం జిల్లాలో 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో 36 కొత్త లైన్లు నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించాం. ఇందులో ఇప్పటికే 9 లైన్ల నిర్మాణం పూర్తయింది. 11కేవీలో 150 యాంప్స్ మించిన వాటికి లైన్లు విడదీసి కొత్త లైన్లు వేశాం. ఓవరు లోడు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను మూడు రకాలుగా విభజించి గుర్తించాం. 100శాతం లోడు, 80శాతం లోడు, 60శాతం లోడు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి లేదా అదనపు సామర్థ్యం కలిగినవి ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 767 ఓవరు లోడు ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి 191 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం. 75 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచాం.

విద్యుత్ అంతరాయం సమయంలో తక్షణం తీసుకునే చర్యలేమిటి?

ఏ కారణంచేతైనా ఇళ్లలో విద్యుత్‌కు అంతరాయం కలిగితే ఆ ప్రాంతంలో ఉన్న సిబ్బందితోపాటు ప్రత్యేకంగా జిల్లాలో మూడు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ బృందానికి ప్రత్యేక వాహనంతోపాటు విద్యుత్‌కు సంబంధించిన పూర్తి మెటీరియల్ అందుబాటులో ఉంచాం. విద్యుత్ అంతరాయం కలిగిందని సమాచారం వచ్చిన క్షణాల్లో ఈ బృందం అక్కడ ఉండి మరమ్మతులు చేపడుతుంది. ప్రస్తుతం ఖమ్మం, మధిర, వైరాలో ఈ బృందాలు పని చేస్తున్నాయి.

జిల్లాలో విద్యుత్ వినియోగం, డిమాండ్ ఎంత?

ఖమ్మం జిల్లా విద్యుత్ వినియోగం రోజువారీ వినియోగం కోటా 6.96 మిలియన్ యూనిట్లు. ప్రస్తుతం 9.9 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నాం. ఈ వేసవిలో రోజువారీ గరిష్ట డిమాండ్ 470 మెగావాట్లు ఉంటుందని అంచనా వేశాం.

నూతన వ్యవసాయ కనెక్షన్ల పరిస్థితి ఏమిటి?

జిల్లాలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త కనెక్షన్లు ఇస్తున్నాం. వ్యవసాయ కనెక్షన్లకు మెటీరియల్ ఇబ్బంది లేకుండా అగ్రి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నాం.

# వరుస గెలుపుల కోసం బీజేపీ మాస్టర్ ప్లాన్.. వర్కౌట్ అయ్యేనా..

%కరీంనగర్: భవిష్యత్ రాజకీయాలపై తెలంగాణ బీజేపీ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ వ్యూహం రచిస్తోంది. ఇందులో భాగంగానే కరీంనగర్ నుంచి పావులు కదుపుతోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంతో స్థానిక ఎన్నికలపై కమలం పార్టీ కసరత్తు అడుగులు వేస్తోంది. స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో సునాయాసంగా గెలిచే అవకాశాలు ఉంటాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా హై కమాండ్ అడుగులు వేస్తోంది.

కరీంనగర్ కేంద్రంగా పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలుచుకోవడంతో కమలం నేతలు ఫుల్ జోష్‌లో ఉన్నారు. కరీంనగర్‌లో వచ్చిన ఫలితాలతో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఇదే వ్యూహంతో వెళ్లాలని బీజేపీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కరీంనగర్‌లో బీజేపీ బలంగా ఉంది. దీంతో పాటు ఇప్పటి వరకు




జరిగిన ప్రతి ఎన్నికలోనూ బీజేపీకి కరీంనగర్‌లో అంతకంతకూ ఓటింగ్ పెరుగుతూ వస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీజేపీకి లేని ఫామ్.. ఎంపీ ఎన్నికల్లో మాత్రం కలిసి వచ్చింది. ఆ తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తన ప్రభావం చూపించింది. ఈ ఎన్నిక ఉత్తర తెలంగాణపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. ఇదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల్లో పనిచేసేలా బీజేపీ హై కమాండ్ దిగువ స్థాయి నేతలకు దిశానిర్దేశం చేస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ పోటీ చేయాలని బీజేపీ హై కమాండ్ భావిస్తోంది. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం దిగువ స్థాయి నేతలతో సమావేశాలు నిర్వహిస్తోంది.


ఈ సమావేశాల్లో బీజేపీ అగ్ర నేతలు పాల్గొనాలని హై కమాండ్ ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బాధ్యులు కూడా ఈ సమావేశాల్లో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలని చెబుతోంది. ఆయా జిల్లాలు, నియోజకవర్గాల్లో ప్రజల్లో బలం ఉన్న నేతలను బీజేపీలో చేర్చుకునేలా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు బాధ్యతలు అప్పగించింది. గ్రామస్థాయిలో బీజేపీకి కలిసి వచ్చే అవకాశాలపై కమలం పార్టీ ఫోకస్ పెట్టింది. ఇందుకోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో అసంతృప్తితో ఉన్న నేతలను బీజేపీలో చేర్చుకునేలా ప్లాన్ చేస్తోంది.

బలమైన నేతలను బీజేపీలో చేర్చుకోవడం వల్ల పార్టీ బలపడుతుందని హై కమాండ్ భావిస్తోంది. నేతలు కలిసికట్టుగా పని చేయాలని.. 2028 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయమే లక్ష్యంగా నేతలు ముందుకు వెళ్లాలని హై కమాండ్ చెబుతోంది. హై కమాండ్ ఆదేశాలతో ఆయా జిల్లాల్లో పట్టు సాధించడం కోసం అగ్రనేతలు సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల్లో నేతలు సిద్ధమవుతున్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ మీద అభిమానం ఉండే సానుభూతిపరులను గెలిపించేలా పావులు కదుపుతున్నారు. కరీంనగర్ నుంచి ఉత్తర తెలంగాణలో ప్రభావం చూపించేలా బీజేపీ హై కమాండ్ వ్యూహం రచిస్తోంది.

# అనుమతులు లేని పై అంతస్తు కూల్చివేత

మంచిర్యాలటౌన్, మార్చి 15 : మంచిర్యాల పట్టణంలోని ఇక్బాల్ అహ్మద్‌నగర్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన భవనం పై అంతస్తును గురువారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. షహనాజ్ తబస్సుమ్ అనే వ్యక్తి తాను తీసుకున్న అనుమతుల ప్రకారం కాకుండా అదనంగా పై అంతస్తు నిర్మించారు. అంతకుముందే సెల్లార్‌ను నిర్మించారు. సెల్లార్ నిర్మాణ సమయంలో పక్కన ఉన్న డాక్టర్ చంద్రశేఖర్ భవనానికి సంబంధించిన ప్రహరీ పడిపోవడం, దాంతో పాటే కింద తవ్విన సమయంలో ఆ భవనం పిల్లర్లు బయటకు కనిపించడంతో వారు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఆ సమయంలో విచారణకు వచ్చిన అధికారులు నిబంధనలకు



విరుద్ధంగా భవనాన్ని నిర్మించారని నిర్ధారణకు వచ్చారు. సంబంధిత భవన యజమానికి నోటీసులు అందజేశారు. నెలలు గడుస్తున్నా సెల్లార్ నిర్మాణం వల్ల డాక్టర్ చంద్రశేఖర్ భవనానికి సంబంధించి ఎలాంటి మరమ్మతులు చేపట్టక పోవడంతో తన భవనం కూలిపోయే ప్రమాదమున్నదని, తనకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. కాగా, కోర్టు ఆదేశాల మేరకు అనుమతి లేకుండా నిర్మించిన పై అంతస్తును కూల్చివేస్తున్నట్లు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ శ్యాంసుందర్ తెలిపారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌కు స్పందన అంతంతే

ఎద్దపల్లి) అనధికారిక లే అవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు చేపట్టిన ఎల్‌ఆర్‌ఎస్ కార్యక్ర మానికి దరఖాస్తుదారుల నుంచి అంతంత మాత్రంగానే స్పందన వస్తున్నది. ఈ నెలాఖరు వరకు ప్లాట్లను క్రమబద్ధీకరించుకుంటే ఫీజులో 25 శాతం రాయితీ ఇస్తా మని ప్రకటించినా స్పందన అంతంత మాత్రంగానే ఉంది. అధికార యంత్రాంగం చేస్తున్న విస్తృత ప్రచారం వల్ల ఇప్పుడిప్పుడే దరఖాస్తుదారుల్లో అవగాహన కలు గుతున్నది. రాయితీ గడువు తేదీని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తేనే ఖజానా నిండే అవకాశాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా వచ్చిన 25,513 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 691 మంది మాత్రమే తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు రుసుం చెల్లించారు. పట్ట ణాల్లో 585 మంది, గ్రామాల్లో 106 మంది రుసుం చెల్లించారు. పట్టణాలు, మండలాల్లో దరఖాస్తుదారులతో సమావేశాలు




నిర్వహించి అవగాహన కల్పిస్తున్నా కూడా అధికారులు ఊహించినంత మేరకు ముందుకు రావడం లేదు. జిల్లాలో వచ్చిన దరఖాస్తుల్లో పంచాయతీల్లో 5,735, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 7,078, మంథని మున్సిపాలిటీలో 895, పెద్దపల్లి మున్సిపాలిటీ లో 10,269, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 1,536 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించిన అధికారులు 4,251 దరఖాస్తులకు సంబంధించిన ఓపెన్ ప్లాట్లు గల భూములు రెవెన్యూ రికార్డుల్లో నిషేధిత జాబితాల్లో ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 16,910 దరఖాస్తులను అధికారులు ఆమోదించారు. ఇంకా 3,568 దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాల్సి ఉంది. ఎల్‌ఆర్‌ఎస్‌పై అధికా రులు విస్తృత ప్రచారం చేస్తున్నా దరఖాస్తుదారులు త్వరగా ముందుకు రావడం లేదు. మరోవైపు.. ఎల్‌ఆర్‌ఎస్ చేయకుండా విక్రయించే ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపి వేశారు. తద్వారా కొంత మేరకు ఎల్‌ఆర్‌ఎస్ కోసం కొంత మంది ముందుకు వస్తున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై విస్తృత ప్రచారం..

రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నిండుకోవడంతో ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా కొంత ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని భావిం చిన ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ రుసుంలో 25 శాతం రాయితీ ప్రకటించింది. అంతేగాకుండా కొత్తగా కూడా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2020, ఆగస్టు 26 లోపు సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన లే అవుట్ యజమానులు, ప్లాటు ఓనర్లకు ఎల్‌ఆర్‌ఎస్‌కు అవకాశం కల్పించినట్లు ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని వేగిర పెట్టినా కూడా ఎవరు కూడా రుసుం చెల్లించేందుకు ముందుకు రాలేదు. దీంతో ప్రభుత్వం 25 శాతం రాయి తీ కల్పించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నది. అవగా హన సమావేశాలు నిర్వహించడంతో పాటు పట్టణాలు, మండల కేంద్రాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పట్టణాల్లో మైకుల ద్వారా కూడా ప్రచారం చేస్తున్నారు. కరపత్రాలు ముద్రించారు.

ఎల్‌ఆర్‌ఎస్ ఉంటేనే అనుమతులు

ప్లాట్లను క్రమబద్ధీకరించుకుంటేనే భవన నిర్మాణాలకు సులువుగా అనుమతులు వస్తాయని అధికారులు చెబుతున్నారు. మార్కెట్ విలువను తాజా మార్కెట్ ధర కంటే డాక్యుమెంట్ విలువ ఆధారంగా అంచనా వేస్తా రని, తద్వారా యజమానులకు ప్రయోజనం కలగ నున్నదని చెబుతున్నారు. బ్యాంకు లోన్ ప్రాసెసింగ్ సమయంలో ప్రయోజనాలకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ లేకుంటే భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు 33 శాతం జరిమానా చెల్లించాల్సి వస్తుందని, తమ ప్లాటును ఇతరులకు విక్రయించేటప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ ఉంటే సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగినప్పుడు 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు కూడా పెరుగుతాయని, ఇప్పుడే ఎల్‌ఆర్‌ఎస్ చేయడం వల్ల భారీ మొత్తంలో డబ్బు ఆదా అవుతుందని, ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసీడింగులు పొందితే తమ ప్లాటుకు చట్టబద్ధంగా అధికారం పొందినట్లేనని అధికారులు ప్రచారం చేస్తున్నారు. దీంతో కొంత మేరకు దరఖాస్తుదారుల్లో ఆలోచనలు ఇప్పుడిప్పుడే మొదలవు తున్నాయి. గడువు తేదీ సమీపిస్తుండడంతో పలువురు మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్దకు వెళ్లి రుసుం ఎంత అవుతుందని ఆరా తీస్తున్నారు. 25 శాతం రాయితీ పొందేందుకు మార్చి నెలాఖరు వరకు ఇచ్చిన గడువు ఏమాత్రం సరిపోదని, దీనిని ఏప్రిల్ నెలాఖరు వరకు పెంచాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# కబ్జాకోరల్లో గున్నికుంట చెరువు

బెల్లంపల్లి, మార్చి 15: చాకెపల్లి శివారులో దాదాపు పదెకరాల్లో గున్నికుంట చెరువు ఉన్నది. చుట్టూబోర్లు ఉండడంతో రైతులు వ్యవసాయ పనులకు ఈ చెరువును వినియోగించడం లేదు. వానాకాలంలో మాత్రమే చెరువులో నీరు ఉంటుండగా, వేసవిలో నిల్వ ఉండడం లేదు. ఇదే అదనుగా భావించిన మాజీ ఎంపీపీ, ఇతర సీనియర్ నాయకులు చెరు వు కబ్జాకు తెరలేపారు. నాలుగు రోజుల నుంచి తూము, మత్తడిని ధ్వంసం చేసి, చెరువు స్థలాన్ని ఎక్స్‌కవేటర్‌తో చదును చేయించారు.

ఈ విషయం తెలుసుకున్న మత్స్యకారులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. ఏఈఈ సంగీత, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్ అక్కడికి చేరుకుని కబ్జా స్థలాన్ని, చెరువును పరిశీలించారు. విచారణ జరిపి, కబ్జాదారులపై చర్యలు



తీసుకుంటామని వారు తెలిపారు. ఈ విషయంపై తాళ్లగురిజాల పోలీస్‌స్టేషన్‌లో మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. చెరువు స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

# చివరికి చేతికొచ్చేనా..!

మంచిర్యాల, మార్చి 15 : గోదావరి నదిపై ఏర్పాటు చేసిన సుందిళ్ల బ్యారేజ్‌లో నీరు లేకపోవడంతో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వందలాది ఎకరాల పంటలు నష్టపోయే పరిస్థితి వచ్చింది. సుందిళ్ల బ్యారేజ్‌లో నీరుంటే జైపూర్ మండలం మొదలుకొని.. మంచిర్యాల జిల్లా కేంద్రం వరకూ గోదావరిలో బ్యాక్ వాటర్ స్టోర్ ఉండేది. ఎప్పుడు చూసినా గోదావరి నిండు కుండలా కనిపించేది. కానీ, మేడిగడ్డ పిల్లర్‌ను సాకుగా చూపించి జైపూర్ సమీపంలోని సుందిళ్ల బ్యారేజ్, చెన్నూర్ సమీపంలోని అన్నారం బ్యారేజ్‌లలో నీరు ఆపకుండా.. వచ్చిన వరదను వచ్చినట్లు



కిందకు వదిలేశారు. దీంతో గోదావరి ఎడారిగా మారిపోయింది. ఈ దెబ్బతో జైపూర్ మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. చెరువులు ఎండిపోయాయి. దీంతో చెరువులు, బోర్లపై ఆధారపడి సాగు చేసిన వరి పంటకు పొట్టదశలో నీరు అందడం లేదు. పొద్దంతా బోరు నడిపించినా నీరందని దుస్థితి నెలకొంది.

అడుగంటిన భూగర్భ జలాలు

ఈ యాసంగిలో జైపూర్ మండలంలో దాదాపు 11 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. బోర్ల కిందే ఇవన్నీ సాగవుతున్నాయి. ప్రస్తుతం మండలంలో భూగర్భ జలాలు అడిగంటిపోవడంతో వందల ఎకరాల్లో వరి ఎండిపోయే దుస్థితి నెలకొంది. మూడేళ్ల క్రితం ఇదే సమయానికి (ఫిబ్రవరి 2023)లో జైపూర్ మండలం కుందారం గ్రామంలో 15.89 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండే. గతేడాది, ఈ ఏడాది గోదావరిలో నీరు లేక నీటిమట్టం ఘోరంగా పడిపోయింది.

గతేడాది 18.60 మీటర్లకు, ఈ ఏడాది 18.19 మీటర్ల లోతులో జలాలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. జైపూర్ మండల కేంద్రంతో పాటు గోదావరి పక్కనే ఉండే ఇందారం, టేకుమట్ల, రామారావుపేట, వేలాల గ్రామాల్లోనూ బోర్లలో నీరు పాతాళానికి పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజుల్లో చేతికి రావాల్సిన వరి నీరు లేక కండ్ల ముందే ఎండిపోతుందంటూ అన్నదాతలు వాపోతున్నారు. అధికారులు స్పందించి నీరందించాలని, లేనిపక్షంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

పంట చేతికొచ్చుడు కష్టమే..

నా పేరు సంబోదు మల్లేశ్. నాకు టేకుమట్లలో చెరువుకింద రెండెకరాలు ఉన్నది. చెరువులో నీరు లేక బోరు కింద యాసంగి సాగు చేస్తున్న. కానీ ఆ బోరులోనూ నీరు అడుగంటింది. అటున్న పైపులు ఇటు పెట్టి, ఇటున్న పైపులు అటుపెట్టి.. మార్చి మార్చి పైపులు తిప్పితే మూడు రోజులకోసారి పంట మొత్తం తడుస్తుంది. మరో నెలరోజులు నీళ్లు అందితేనే పంట చేతికొస్తది. ఇప్పుడే ఎండలు ముదిరినయ్.. నీళ్లు అందుతయే లేదోనన్న భయమేస్తున్నది. పొద్దంతా బోరు నడిచినా నీరు అందుతలేదు. నీరు లేక మాటిమాటికీ మోటర్ వేసుకుంట.. ఆపుకుంటా నీరు పెడుతున్న. పొద్దున నుంచి సాయంత్రం కరెంట్ పోయే దాకా పొలం కాడనే ఉంటున్న. మధ్యమధ్యలో కరెంట్ ట్రిప్పు అవుతుంది. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కూడా అర్థం కావడం లేదు. ఇటు కరెంట్ సరిగా రాక.. అటు నీళ్లు లేక పంట చేతికొచ్చుడు కష్టంగనే ఉన్నది.

# నకిలీ విత్తనాలను అమ్మినా, సాగు చేసినా క్రిమినల్ కేసులు

కాసిపేట : భూమికి, మనుషులకు, పశువులకు నష్టం చేసే నకిలీ విత్తనాలు అమ్మినా, సాగు చేసినా క్రిమినల్ చర్యలు ( %జతీఱఎఱఅఖశ్రీ ఝుంవం% ) తీసుకుంటామని కాసిపేట తహసీల్దార్ భోజన్న , ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో చల్ల ప్రభాకర్ హెచ్చరించారు. గురువారం మంచిర్యాల జిల్లా కాసిపేట ( %ఖుంఱజూవ్% ) మండల కేంద్రంలోని రైతు వేదికలో నకిలీ పత్తి విత్తనాలు, గ్లైసిల్ బీటీ పత్తి ( %దీ జశీశీఅ% ) విత్తనాలను అరికట్టడంపై అవగాహన నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని రైతులను సూచించారు. రశీదును, విత్తన ప్యాకెట్‌ను



పంట కాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని సూచించారు.

తీసుకున్న రశీదు పైన విత్తన రకం, లాట్ నెం, రేటు వివరాలు ఉండే విధంగా చూసుకోవాలని, విత్తన ప్యాకెట్ మీద లాట్ నెంబర్, విత్తన తయారీ తేదీ, గడువు తేదీ చూసుకోవాలని సూచించారు. రైతులు లూజుగా ఉన్న సంచులలోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, నకిలీ పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ అనే కలుపు నాసిని మందును తట్టుకునే పత్తి విత్తనాలకు మనదేశంలో అనుమతి లేదని వెల్లడించారు. ఆ విత్తనాలను రైతులు ఎవరు సాగు చేయవద్దని సూచించారు.

గ్లైసిల్ మందును తట్టుకునే బీటీ పత్తి రకంను సాగు చేయడం వలన భూమి ఆరోగ్యానికి, పర్యావరణానికి, మనుషులకు క్యాన్సర్, పశువుల ఆరోగ్యానికి హానికరమన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమ్య, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పెద్దపల్లి రూరల్ : విద్యార్థులు )చదువుకునే వయస్సు నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ముందుకు సాగాలని బసంత్ నగర్ ఎస్ఐ కె.స్వామి అన్నారు. పెద్దపల్లి మండలంఅప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. చదువుకునే దశలో విద్యార్థులు సైబర్ నేరాలు, గంజాయి తదితర దురలవాట్లపై అవగహన కల్పించారు.

సాధ్యమైనంత వరకు చెడువ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. తల్లి దండ్రులు మీ



భవిష్యత్ కోసం పడుతున్న కష్టాలను గుర్తు ఉంచుకుని బాగా చదవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. చదువుతోనే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పురుషోత్తం, పీఈటీ డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం రోడ్డెక్కిన రైతు

గంగాధర, మార్చి 15 సాగునీటి కోసం గంగాధర మండల రైతులు కదం తొక్కారు. చొప్పదండి నియోజకవర్గంలో పంటలు ఎండిపోతున్నాయని, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేశారు. అప్పటికే చొప్పదండి సీఐ ప్రకాశ్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. బీఆర్ఎస్ నాయకులను వెంటాడి అరెస్టు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది.

నాయకులు, రైతులు రెండు చోట్ల ధర్నాకు దిగడంతో హఠాత్పరిణామానికి గురైన పోలీసులు రెండు చోట్లకు పరిగెత్తుకు వెళ్లి రైతులు, బీఆర్ఎస్ నాయకులను పకకు తీసుకెళ్లారు. పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి గంగాధర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ధర్నాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, మడ్లపల్లి గంగాధర్, రామిడి సురేందర్, ముకెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, తడిగొప్పుల రమేశ్, దోమకొండ మల్లయ్య, మామిడిపల్లి అఖిల్, సుంకె అనిల్, జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరినీ సమానంగా చూస్తాం: ఆర్సీబీ కోచ్ డీకే



భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ (%ణఱఅవంష్ట్ర ఖుతీష్ట్రఱఅ%) సరికొత్త పాత్ర పోషించేందుకు సిద్ధమైపోయాడు. మొన్నటివరకు ఆ జట్టులో ఆటగాడిగా కొనసాగిన దినేశ్ కార్తిక్.. ఇక నుంచి కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఐపీఎల్ 2025 (%ఎూ% 2025) సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు (%=జదీ%) ప్రధాన కోచ్‌గా డీకే వచ్చాడు. ఈ క్రమంలో తమ జట్టు ప్రదర్శనపై ఓ ఆంగ్ల ఛానల్‌తో డీకే ప్రత్యేకంగా మాట్లాడాడు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆర్సీబీ విజేతగా నిలవలేకపోయింది. యువ ఆటగాడు రజత్ పటీదార్‌కు నాయకత్వం అప్పగించిన సంగతి తెలిసిందే.

"ప్లేయర్‌గా జట్టులో ఎవరిదైనా లగ్జరీ లైఫ్‌స్టైల్. సాయం చేయడానికి చుట్టూ ఉంటారు. అదే కోచ్‌గా ఉంటే మాత్రం మనమే సెల్ఫ్ సర్వీస్ చేసుకోవాలి. అక్కడున్న వారికీ సర్వ్ చేయాలి. నేను ఇప్పుడు ఆ బాధ్యతల్లోకి వచ్చా. ఇప్పటివరకు నేను చేసిన వాటికి భిన్నమైన పాత్ర ఇది. మెగా వేలం నుంచే జట్టుకు సంబంధించి సన్నద్ధతపై అవగాహన తెచ్చుకున్నా. బ్యాటింగ్, బౌలింగ్ విభాగంపై దృష్టిసారించా. ఇప్పుడీ జట్టును చూస్తుంటే బాగుంది. పేపర్ మీద ఇతర జట్లూ మంచిగానే కనిపిస్తున్నాయి. అయితే, మైదానంలో ఎవరు బాగా ఆడితే వారిదే విజయం. ఆర్సీబీలో స్వదేశీ, విదేశీ ప్లేయర్లందరినీ సమానంగా చూస్తాం. క్లిష్ట పరిస్థితుల్లో వారు ఎలాంటి పాత్ర పోషించాలనేది చెబుతాం'' అని డీకే వెల్లడించాడు.

ఒలింపిక్స్ నిర్వహణ అంశంపై..

"ఇప్పుడు భారత్ సూపర్ పవర్‌గా ఎదుగుతోంది. ఆర్థికంగానూ వేగంగా వృద్ధి చెందుతోన్న దేశం. దేశంలోకి భారీగా ఎంఎన్‌సీలు వచ్చాయి. పారిశ్రామికంగానూ అభివృద్ధి చెందడానికి కావాల్సినంత భూమి, వసతులు మనకున్నాయి. ఇప్పుడు క్రీడలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయి. గతంలో మౌలిక వసతులు కూడా సరిగ్గా ఉండేవి కావు. ఇప్పుడు మాత్రం ప్రతి క్రీడకు తగినట్లుగా మౌలిక సదుపాయాల్లో మార్పులు వచ్చాయి. ఒలింపిక్స్ 2036 నిర్వహణ కోసం మనమంతా సిద్ధమని భావిస్తున్నా" అని డీకే తెలిపాడు.

# టెస్టు 'కెప్టెన్సీ'పై యూ టర్న్.. రోహిత్‌నే కొనసాగిస్తారా?



రోహిత్ శర్మ (నాయకత్వంలో భారత్ వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలను సొంతం చేసుకుంది. టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించాడు. అంతకుముందు వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కూ తీసుకెళ్లాడు. అయితే, టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లను టీమ్‌ఇండియా కోల్పోయింది. మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. దీంతో అతడి టెస్టు భవిష్యత్తుతోపాటు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కొనసాగడంపై సందిగ్ధత కొనసాగుతోంది. రిటైర్‌మెంట్ తీసుకొనేది లేదంటూ ఇప్పటికే స్పష్టత ఇచ్చాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ (2027) వరకూ కొనసాగడం ఖాయమనే వార్తలు వచ్చాయి. అయితే, కొత్త డబ్ల్యూటీసీ సీజన్ జూన్ నుంచి ప్రారంభం కానుంది. తాజాగా టెస్టు కెప్టెన్సీపైనా పలు కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.

జూన్‌లో ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను టీమ్‌ఇండియా ( ఆడనుంది. రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐతోపాటు సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. సుదీర్ఘ ఫార్మాట్‌లో రోహిత్ ఫామ్ ఆందోళనకరంగానే ఉన్నప్పటికీ.. కెప్టెన్‌గా మాత్రం జట్టును నడిపించడంలో ఇబ్బంది పడలేదని మేనేజ్‌మెంట్ భావించింది. "రోహిత్ ఏం చేయగలడో చేసి చూపించాడు. బోర్డులోని ప్రతిఒక్కరూ రోహితే సరైన క్యాండిడేట్ అని భావిస్తున్నారు. ఇంగ్లాండ్ తో టెస్టు సిరీస్‌కే అతడినే సారథిగా కొనసాగించాలి. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేందుకు రోహిత్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది'' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

రోహిత్.. అత్యుత్తమం: డీకే

"రోహిత్ శర్మ అత్యుత్తమ నాయకుల్లో ఒకరు. అందులో ఏ సందేహం లేదు. గొప్ప లెగసీని వదిలి వెళ్తాడు. ధోనీ, కపిల్‌దేవ్ ఒక్కో తరంలో మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు రోహిత్ శర్మ కూడా అదే బాటలో పయనించాడు. వ్యక్తిగతంగానూ రోహిత్ చాలా చమత్కారంగా ఉంటాడు. రిటైర్‌మెంట్‌పై అతడు స్పందించిన తీరే ఇందుకు నిదర్శనం" అని భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ వ్యాఖ్యానించాడు.

# తొలి సీజన్‌ను పునరావృతం చేస్తాం: ముంబయి బ్యాటర్




: మహిళల ప్రీమియర్ లీగ్ (%బూ%) మూడో సీజన్ ముగింపు దశకు చేరుకుంది. ఫైనల్‌లో దిల్లీ క్యాపిటల్స్ జట్టును ఢీకొట్టేందుకు ముంబయి ఇండియన్స్ (%వీ× ష ఎం ఱజ ష%) మహిళా జట్టు సిద్ధమైంది. ముంబయి ఇప్పటికే ఒకసారి టైటిల్‌ను సొంతం చేసుకోగా.. దిల్లీ గెలిస్తే తొలిసారి అవుతుంది. వరుసగా మూడు సీజన్లలోనూ దిల్లీ ఫైనల్‌కు చేరుకోవడం గమనార్హం. అయితే, మరోసారి మొదటి ఎడిషన్ ఫలితాన్నే పునరావృతం చేస్తామని ముంబయి ప్లేయర్ హీలే మ్యాథ్యూస్ వ్యాఖ్యానించింది.

"మరోసారి ఫైనల్‌కు చేరుకోవడం ఆనందంగా ఉంది. దీని కోసం చాలా శ్రమించాం. తొలి సీజన్‌లో మేం విజేతగా నిలిచాం. ఇప్పుడు అదే ఫలితాన్ని పునరావృతం చేయాలని అనుకుంటున్నాం. టైటిల్ అందుకొన్న క్షణాలు ఇప్పటికీ గుర్తున్నాయి. ఫైనల్‌లో దిల్లీని ఓడించి రెండో కప్‌ను గెలుచుకుంటామని భావిస్తున్నా" అని హీలే వ్యాఖ్యానించింది. ప్రస్తుతం 17 వికెట్లు తీసిన హీలేనే పర్పుల్ క్యాప్ హోల్డర్. అదే విధంగా అత్యధిక పరుగుల జాబితాలోనూ మూడో స్థానం ఆమెదే. మూడు అర్ధశతకాలతో 304 పరుగులు చేసింది.

హీలే సూపర్ ప్లేయర్..: హర్మన్

"మాకు చక్కని అవకాశం వచ్చింది. సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నాం. నాలుగు రోజుల వ్యవధిలో మేం మూడు మ్యాచ్‌లను ఆడాల్సి వచ్చింది. వాటన్నింటినీ ఆస్వాదించాం. ఇప్పుడు మాకు చాలా కీలకమైన మ్యాచ్. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఉన్నారు. హీలే గురించి ఎంత చెప్పినా తక్కువే. జట్టు కోసం దేనికైనా సిద్ధంగా ఉంటుంది. బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ కీలక పాత్ర పోషిస్తోంది. తొలి ఓవర్‌ను ఎవరికైనా ఇవ్వాలనుకుంటే హీలే వైపే నేను మొగ్గు చూపిస్తా. ఆమెపై మాకున్న నమ్మకం అలాంటిది'' అని ముంబయి కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించింది.

# : బుమ్రా ఇంకాస్త తెలివిగా వ్యవహరించాలి: మెక్‌గ్రాత్



క్రికెట్‌లో ఫాస్ట్ బౌలర్లకు గాయాలు కావడం సహజమే. ఈ విషయంలో ఇప్పటికే భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఇబ్బందిపడిన సంగతి తెలిసిందే. మరో స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ) కూడా గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీనే ఆడలేకపోయాడు. అంతకుముందు వన్డే ప్రపంచకప్ ముందు కూడా వెన్నునొప్పితో బాధపడుతూ దాదాపు ఆరేడు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ ఆ గాయం తిరగబెట్టింది. ఐపీఎల్ ( లో ఆడటమూ కష్టమేనన్న వార్తలూ వస్తున్నాయి. ఈ క్రమంలో బుమ్రా ఇంజ్యూరీ మేనేజ్‌మెంట్‌పై మెక్‌గ్రాత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గతంలో బాగానే మేనేజ్ చేసినా.. ఇప్పుడు మాత్రం ఇంకాస్త స్మార్ట్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించాడు.

"ఇతర బౌలర్లతో పోలిస్తే బుమ్రా తన శరీరంపై ఎక్కువ ఒత్తిడి పెడతాడు. గాయపడకుండా కొన్నిసార్లు బాగానే మేనేజ్ చేసేవాడు. దురదృష్టవశాత్తూ ప్రతిసారీ అలా చేయడం కుదరదు. గాయం నుంచి కోలుకుని రావడానికి ఎంత సమయం పడుతుందో ఇప్పటికే బుమ్రాకి తెలుసు. జిమ్‌లో ఎంత టైమ్ గడపాలనే దానిపై అంచనా ఉంది. కానీ, అతడు ఇప్పుడు కుర్రాడు కాదు. ఇలాంటప్పుడే బుమ్రా ఇంకాస్త స్మార్ట్‌గా వ్యవహరించాలి. మైదానంలోనే కాకుండా.. ఆవల కూడా అతడు కష్టపడాలి. ఫాస్ట్ బౌలర్‌గా ఉండటమంటే కారును వేగంగా నడిపినట్లే. ట్యాంకులో ఇంధనం అయిపోతే బండి త్వరగా ఆగిపోతుంది. నా ఫ్యూయల్ ట్యాంక్ బుమ్రా దానికంటే పెద్దదే. అయితే, అతడిలా నేను వేగంగా బౌలింగ్ చేయను. ఇప్పుడున్న బౌలర్లు తమ అత్యుత్తమ పనితీరు కనబరిచేందుకు ఏం చేస్తారో తెలుసు. అలాగే, టీమ్‌ఇండియా ఇబ్బందుల్లో ఉంటే బుమ్రా అవసరం ఉంది" అని మెక్‌గ్రాత్ వ్యాఖ్యానించాడు.

# సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. ఫిట్‌నెస్ టెస్టులో ఆల్‌రౌండర్ పాస్



భారత యువ ఆటగాడు నితీశ్‌కుమార్ రెడ్డి () ఐపీఎల్ ఆడటం ఖాయంగా కనిపిస్తోంది. పక్కటెముకల నొప్పి కారణంగా ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ నుంచి వైదొలిగాడు. తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ చేయని నితీశ్.. రెండో టీ20 కోసం సాధన చేస్తుండగా గాయపడ్డాడు. మిగిలిన మ్యాచ్‌లతోపాటు వన్డే సిరీస్‌కూ దూరమయ్యాడు. గాయం కాకుండా ఉండుంటే ఛాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్‌కు బ్యాకప్‌గా అవకాశం దక్కేది. కానీ, ఆ అవకాశం లేకుండా పోయింది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్‌లోనైనా ఆడతాడా? లేదా? అనే ప్రశ్నలకు తెరపడినట్లే. తాజాగా బీసీసీఐ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్టులను నితీశ్ దిగ్విజయంగా పూర్తిచేశాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. యో-యో టెస్టు కూడా పాస్ అయినట్లు సమాచారం. దీంతో ఐపీఎల్ లో ఆడేందుకు త్వరలోనే హైదరాబాద్ జట్టుతో నితీశ్ కలవనున్నాడు. గత ఐపీఎల్ మెగా వేలం ముందు నిర్వహించిన రిటెన్షన్ విధానంలో నితీశ్‌ను సన్‌రైజర్స్ రూ.6 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఐపీఎల్‌లో 15 మ్యాచ్‌లు ఆడిన నితీశ్ 303 పరుగులు చేసి.. 3 వికెట్లు తీశాడు.

# ఈ సారైనా... ఆర్సీబీ తలరాత మారేనా



మరి కొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025 (%ఎూ% 2025) సీజన్ ప్రారంభం కానుంది. గత 17 ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును అందని ద్రాక్షలా ఊరిస్తూనే ఉంది. కనీసం ఈ సారైనా విజేతగా నిలవాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2008లో మొదటి సీజన్ ప్రారంభమైన నాటి నుంచి 2024 వరకు ఆర్సీబీ మూడుసార్లు ఫైనల్‌కు చేరుకుంది. 2009, 2011, 2016 సీజన్లలో విజయం ముంగిట బోల్తా పడి, రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

కీలక దశలో చేతులెత్తేస్తూ..

స్టార్ ఆటగాళ్లతో కళకళలాడే ఆర్సీబీ జట్టుకు భారీ సంఖ్యలో అభిమానులున్నారు. తనదైన రోజు ఎంతటి బలమైన టీమ్‌నైనా తేలికగా ఓడించగలదు. కానీ చాలా సీజన్లుగా లీగ్‌దశలో బాగా ఆడి కీలకమైన ప్లేఆఫ్స్‌లో చేతులెత్తేస్తూ వస్తోంది. గత 2024 సీజన్‌లో అయితే ప్రథమార్ధంలో ఆర్సీబీ ఘోరంగా విఫలమైంది. మొదటి 8 మ్యాచుల్లో ఏకంగా 7 మ్యాచుల్లో ఓడిపోయింది. కానీ తర్వాత అనూహ్యంగా పుంజుకొని వరుసగా ఆరు మ్యాచులు గెలిచి ప్లేఆఫ్స్‌నకు చేరుకుంది. అభిమానుల్లో మరోసారి ఆశను, ఆసక్తిని రేకెత్తించింది. కానీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి తిరిగి ఎప్పటిలానే ఇంటిముఖం పట్టింది. ఇలా ప్రతిసారీ 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ఐపీఎల్ టోర్నీ ప్రారంభిస్తున్న ఆర్సీబీ చివరికి 'ఏ సాల్ బీ కప్ నహీ'అంటూ నిష్క్రమిస్తోంది! ఈ సారి మాత్రం పరాజయాలు పునరావృతం కావొద్దని ఆటగాళ్లతో పాటు, అభిమానులూ బలంగా కోరుకుంటున్నారు. ఆర్సీబీ యాజమాన్యం కూడా దాదాపు టీం మొత్తాన్నీ ప్రక్షాళన చేసింది.

పడిలేచిన కెరటమే కెప్టెన్‌గా...

ఈ సారి జరిగిన ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఆర్సీబీ విరాట్ కోహ్లీ, రజత్ పటిదార్, యశ్ దయాళ్‌ను రిటైన్ చేసుకుంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించిన కింగ్ కోహ్లీ నే మరో సారి జట్టు పగ్గాలు చేపడతారని అభిమానులు ఆశపడ్డారు. కానీ ఆర్సీబీ యాజమాన్యం సారథ్య బాధ్యతలను రజత్ పటిదార్‌కు అప్పగించింది. ఈ నిర్ణయానికి కోహ్లీ కూడా మద్దతు తెలిపాడు.




# గోల్డ్ బాండ్స్ ఇన్వెస్టర్లకు జాక్‌పాట్.. వారికి మూడింతల లాభం

ముందుచూపుతో ఎనిమిదేళ్ల క్రితం సావరిన్ గోల్డ్ బాండ్లను కొనుగోలు చేసినవారికి జాక్‌పాట్. 2016-17 సిరీస్ %×ు% బాండ్లకు సంబంధించిన రిడెంప్షన్ తేదీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. మార్చి 17ను మెచ్యూర్ తేదీగా నిర్ణయించింది. దీంతో అప్పట్లో పెట్టుబడులు చేసిన వారు దాదాపు మూడింతలు లాభం పొందనున్నారు.

దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015 నవంబర్‌లో ఆర్‌బీఐ ఈ పథకం తీసుకొచ్చింది. వీటి కాలపరిమితి 8 ఏళ్లు. 2017లో మార్చిలో జారీ చేసిన నాలుగో విడత బాండ్లకు మెచ్యూరిటీ ధరను తాజాగా ఆర్‌బీఐ ప్రకటించింది. అప్పట్లో గ్రాము రూ.2,943 చొప్పున బాండ్లు జారీ చేయగా.. తాజా ధరను రూ.8624గా పేర్కొంది. అంటే అప్పట్లో లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు దాదాపు రూ.3 లక్షలు లభిస్తుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. ఏటా 2.50 శాతం నామమాత్ర వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బీఐ చెల్లిస్తుంది.

గ్రాము ధర నిర్ణయించేందుకు రిడెంప్షన్‌కు ముందు వారం 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరను పరిగణనలోకి తీసుకుంటారు. అలా గ్రాము ధరను రూ.8,624గా నిర్ణయించారు. దీంతో పాటు 2019-20 సిరీస్ %×ు%కు సంబంధించిన ప్రీ మెచ్యూర్ రిడెంప్షన్ విండోను కూడా మార్చి 17గా ఆర్‌బీఐ నిర్ణయించింది. దీనికి గానూ గ్రాము ధరను రూ.8,634గా నిర్ణయించారు. ఇందుకు రిడెంప్షన్‌కు ముందు వారం చివరి మూడు పనిదినాలను పరిగణనలోకి (మార్చి 11, 12, 13 తేదీలు) తీసుకుంటారు. అంతర్జాతీయంగా ఔన్సు 3 వేల డాలర్లు, దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్ఠాలకు చేరిన వేళ సావరిన్ గోల్డ్ బాండ్లు రిడెంప్షన్‌కు రావడంతో నిజంగా మదుపర్లకు జాక్‌పాట్ అనే చెప్పాలి.

2015-16 బడ్జెట్‌లో తీసుకొచ్చిన ఈ పథకం కింద కేంద్రం తరఫున ఆర్‌బీఐ ఈ బాండ్లను జారీ చేస్తుంది. అయితే, చివరి సారిగా 2024 ఫిబ్రవరి 12-16 మధ్య సబ్‌స్క్రిప్షన్‌కు అనుమతిచ్చారు. ఆ తర్వాత ఈ బాండ్లను జారీ చేయలేదు. ఖజానాకు భారం కావడంతో మున్ముందు ఈ బాండ్ల జారీ ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# 14వేలకే జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర.. ఐఆర్‌సీటీసీ ప్యాకేజీ వివరాలు ఇవే



పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలనుకునే యాత్రికుల కోసం ఐఆర్‌సీటీసీ అనేక ప్యాకేజీలు అందిస్తోంది. తమిళనాడులో పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలనుకుంటున్న వారికోసం పేరిట ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చింది. ఈ టూర్ మొత్తం ఎనిమిది రాత్రులు, తొమ్మిది పగళ్లు కొనసాగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల గుండా ఈ రైలు ప్రయాణిస్తుంది. సికింద్రాబాద్, విజయవాడతో పాటు భువనగిరి, చీరాల, డోర్నకల్, గూడూరు, కాజీపేట, ఖమ్మం, కావలి, మహబూబాబాద్, మధిర, నెల్లూరు, ఒంగోలు, రేణిగుంట, తెనాలి, వరంగల్, జనగామ స్టేషన్లలో ఈ రైలు ఎక్కొచ్చు. ప్రయాణం అనంతరం ఆయా రైల్వే స్టేషన్లలో దిగే వెసులుబాటు ఉంది. మార్చి 21 ప్రయాణానికి టికెట్లు అందుబాటులో ఉన్నాయి.

ప్రయాణం ఇలా..

సికింద్రాబాద్‌లో మార్చి 21న మధ్యాహ్నం 12 గంటలకు రైలు బయల్దేరుతుంది.

రెండో రోజు ఉదయం 7:30 గంటలకు తిరువణ్ణామలై చేరుకుంటారు. అక్కడ ప్రముఖ అరుణాచలం ఆలయాన్ని దర్శించుకుంటారు. తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకొని కుదల్‌నగర్‌కు పయనమవుతారు.

మూడో రోజు ఉదయం 6:30 గంటలకు కుదల్‌నగర్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి బస్సులో రామేశ్వరం చేరుకుంటారు. ఆ ప్రాంతంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. ముందుగా ఏర్పాటు చేసిన హోటల్‌లో భోజనం ఉంటుంది. ఆ రోజు రాత్రి అక్కడే బస చేయాలి.

నాలుగో రోజు రామేశ్వరంలో మధ్యాహ్న భోజనం ముగించుకొని మధురైకు ప్రయాణమవుతారు. సాయంత్రం మీనాక్షి అమ్మవారిని దర్శించుకొని షాపింగ్ చేసుకోవచ్చు. అనంతరం రైల్వే స్టేషన్‌కు చేరుకొని కన్యాకుమారి ప్రయాణమవుతారు.

ఐదో రోజు కన్యాకుమారిలోని ప్రకృతి అందాలను వీక్షించవచ్చు. వివేకానంద రాక్ మెమోరియల్, గాంధీ మండపం, అందమైన సూర్యాస్తమయాన్ని చూడవచ్చు. ఆ రోజు రాత్రి అక్కడే భోజనం చేసి సేదతీరాల్సి ఉంటుంది.

ఆరో రోజు ఉదయమే కన్యాకుమారి రైల్వేస్టేషన్ చేరుకొని తిరువనంతపురం బయల్దేరుతారు. అక్కడే అల్పాహారం ముగించుకుని అనంత పద్మనాభస్వామిని దర్శించుకొని కోవలం బీచ్ అందాలు వీక్షిస్తారు. తిరిగి కొచ్చువేలి రైల్వేస్టేషన్‌కు చేరుకొని తిరుచిరావల్లికి ప్రయాణమవుతారు.

ఏడో రోజు ఉదయం 5 గంటలకు తిరుచిరాపల్లికి చేరుకుంటారు. కాసేపు సేద తీరి శ్రీ రంగనాథస్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకొని మధ్యాహ్నం భోజనం ముగించుకుంటారు. అక్కడ నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూర్ చేరుకొని బృహదీశ్వర దేవాలయాన్ని దర్శించుకుంటారు. అనంతరం తంజావూర్‌లో సికింద్రాబాద్ రైలు ఎక్కుతారు.

ఎనిమిదిన రోజంతా ప్రయాణం.. తొమ్మిదో రోజు ఉదయం 2:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది

ప్యాకేజ్ ఛార్జీలు..

ఎకానమీలో ఒక్కో టికెట్ ధర రూ.14,250బీ 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు అయితే రూ.13,240 చెల్లించాలి.

స్టాండర్డ్‌లో రూ.21,880బీ 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు అయితే రూ.20,700 చెల్లించాలి.

కంఫర్ట్‌లో రూ.28,440బీ 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు రూ.27,020 చెల్లించాలి.

ఫుడ్ ఐఆర్‌సీటీసీదే..

ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అంతా రైల్వే సిబ్బందే చూసుకుంటారు.

యాత్రికులకు ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది.

పర్యటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉంటే మాత్రం వ్యక్తులే చెల్లించుకోవాలి.

ఐఆర్‌సీటీసీ పాలసీ ప్రకారం.. క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి.

హోటల్ వివరాలు, ప్యాకేజీకి సంబంధించిన మరింత సమాచారం, బుకింగ్ కోసం ఈ ఐఆర్‌సీటీసీ లింక్ క్లిక్ చేయండి.

# ధనవంతులుగా మారాలా?ఈ టిప్స్ పాటించండి : హర్ష్ గొయెంకా

ఎంత డబ్బు సంపాదిస్తున్నాం అనే విషయం కంటే ఎంత మొత్తాన్ని ఖర్చు చేస్తున్నామనే విషయమే కీలకం అంటున్నారు ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఎప్పుడూ సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనదైన శైలిలో నెటిజన్లతో ముచ్చటించే ఆయన.. తాజాగా 'ఎక్స్' వేదికగా కొన్ని ఆర్థిక సూత్రాలను పంచుకున్నారు. ఆర్థిక విజయాన్ని సాధించాలంటే వీటిని కచ్చితంగా అనుసరించాలన్నారు. ఆ టిప్స్ ఏంటంటే..



ఆదాయాన్ని సృష్టించే ఆస్తులు కూడగట్టుకోండి.

సంపాదన కన్నా తక్కువ ఖర్చు చేయండి.

ఆదాయాన్ని మాత్రమే కాదు.. సంపదను పెంచుకోవడంపై దృష్టి పెట్టండి.

ఆర్థిక అక్షరాస్యత పెంచుకోండి.

సంపద సృష్టించే అవకాశాల కోసం అన్వేషించండి.


డబ్బు కోసమే కాకుండా నేర్చుకొనేందుకు పని చేయండి.

ప్రతి ఒక్కరి జీవితంలో ఆర్థిక క్రమశిక్షణ అనేది కీలక పాత్ర పోషిస్తుందని గోయెంకా అన్నారు. ధనవంతులు కావాలంటే ప్రతి ఒక్కరూ పై సూత్రాల్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. దీంతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ (%వీబనివంష్ర ూాఎఝఅఱ%)కి చెందిన ఓ వీడియోను పంచుకున్నారు. ''దేన్నైనా సాధించాలనుకుంటే ఆ విషయంపైనే దృష్టి కేంద్రీకరించండి. దాన్ని సాధించేందుకు కలలు కనండి. ఎప్పుడూ దాని గురించే తెలుసుకొనేందుకు ప్రయత్నించండి. దాన్నే జీవితంగా మార్చుకోండి. మెదడు, శరీరం, నరాలు ఇలా మీ శరీరంలోని ప్రతి భాగాన్ని ఆ ఆలోచనతో నింపండి. అనవసర విషయాల్ని దరి చేరనీకండి. ఇదే విజయానికి మార్గం'' అని వివేకానంద చెప్పిన సూత్రాన్ని అంబానీ గుర్తు చేస్తున్న వీడియో అది. ముకేశ్ అంబానీ సక్సెస్ సైకాలజీ ఇదే అంటూ క్యాప్షన్‌తో ఆ వీడియోను షేర్ చేశారు. ప్రస్తుతం గోయెంకా పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## భారత్‌పై చిప్ దిగ్గజాల దృష్టి

అంతర్జాతీయంగా చిప్ తయారీలో దిగ్గజాలుగా ఉన్న సంస్థలు భారత్‌పై దృష్టి సారించాయి. ఇక్కడ ఎలక్ట్రానిక్స్, మొబైల్స్, వాహన తయారీ మరింత పెంచేందుకు బహుళజాతి - దేశీయ సంస్థలు సన్నాహాలు చేస్తున్న తరుణంలో, చిప్‌లకు అమిత గిరాకీ ఏర్పడుతుందనే అంచనాలు ఉన్నాయి. ప్రభుత్వం కూడా చిప్ తయారీ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే జర్మనీకి చెందిన సెమీకండక్టర్ సంస్థ ఇన్ఫినియోన్, అమెరికాకు చెందిన చిప్ సరఫరా సంస్థ ఆన్‌సెమీ.. భారత కంపెనీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుని, ఇక్కడ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ (ఓఎస్ఏటీ) సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఒక ఆంగ్ల వార్తా పత్రిక పేర్కొంది.

మొహాలీ కంపెనీతో ఒప్పందం: ఇన్ఫినియోన్ కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద పవర్ సెమీకండక్టర్ దిగ్గజాల్లో ఒకటి. ఇది భారత్‌లో ఓఎస్ఏటీ ప్లాంట్ల ఏర్పాటు అవకాశాల కోసం చురుగ్గా పరిశీలనలు జరుపుతోంది. ముడి సెమీకండక్టర్ వేఫర్లు సరఫరా చేయడానికి ఇటీవలే మొహాలికి చెందిన సీడీఐఎల్ సెమీకండక్టర్స్‌తో ఒప్పందంపై సంతకాలు చేసింది. 'ప్రస్తుతానికి భారత్‌లో తయారీ కార్యకలాపాలపై ధ్రువీకరించదగ్గ ప్రణాళికలేమీ లేవు. భవిష్యత్ ప్రాజెక్టుల గురించి ఈ సమయంలో వివరంగా చెప్పలేం' అని ఇన్ఫినియోన్ ప్రతినిధి తెలిపారు.



సాంకేతిక తోడ్పాటు అందించేలా..: ఆన్‌సెమీ కూడా పవర్ సెమీకండక్టర్లు, సెన్సార్ల సరఫరాలో ప్రధాన సంస్థ. భారత భాగస్వామికి సాంకేతిక సహకారం అందించే అవకాశాన్ని ఈ కంపెనీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలు భారత సెమీకండక్టర్ వ్యవస్థకు ఊతమివ్వనున్నాయి. 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్) కింద ఇప్పటిదాకా టాటా గ్రూప్ (రూ.27,120 కోట్లు), సీజీ పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ (రూ.7,584 కోట్లు), కేనెస్ టెక్నాలజీ (రూ.3,307 కోట్లు)కి సెమీకండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అమెరికా సంస్థ మైక్రాన్ కూడా భారత్‌లో 825 మిలియన్ డాలర్ల (రూ.7000 కోట్లకు పైగా) పెట్టుబడులు పెట్టనుంది.



# మినరల్ ట్యాక్స్ ఎఫెక్ట్.. సిమెంట్ ధరలకు రెక్కలు?

సిమెంట్ కంపెనీల మధ్య పోటీ కారణంగా గత కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న ధరలు.. రాబోయే రోజుల్లో ప్రియం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఖనిజాలపై పన్ను విధించేందుకు సిద్ధమవుతుండడమే దీనికి కారణం. దీంతో సిమెంట్ ధరలకు రెక్కలు రాబోతున్నాయని ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ జేఎం ఫైనాన్షియల్ సంస్థ పేర్కొంది.

ఖనిజాలు, గనులు కలిగిన భూములపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకు ఉందని గతేడాది సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈనేపథ్యంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సిమెంట్ తయారీలో వినియోగించే సున్నపురాయి మైనింగ్‌పై టన్నుకు రూ.160 చొప్పున వసూలుచేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 20 నుంచి ఈ కొత్త పన్ను అమల్లోకి రానుంది. కర్ణాటక కూడా ఇదేతరహా నిర్ణయం తీసుకోవాలని చూస్తోంది. మిగిలిన రాష్ట్రాలు ఇలాగే ఆలోచన చేయొచ్చని జేఎం ఫైనాన్షియల్ చెబుతోంది.

?14వేలకే జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర

ఈ పన్ను వల్ల సిమెంట్ తయారీ వ్యయం కంపెనీలకు పెరుగుతుంది. దీంతో లాభదాయకత పెంచుకోవాలంటే సిమెంట్ కంపెనీలకు ధరల పెంపు చేపట్టక తప్పని పరిస్థితి నెలకొంటుంది. దీంతో ఒక్కో బ్యాగ్‌పై తమిళనాడులో రూ.8-10 మేర పెరిగే అవకాశం ఉందని జేఎం ఫైనాన్షియల్ పేర్కొంది. ఆ మేర ప్రజలపై భారం పడే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ మిగిలిన రాష్ట్రాలూ ఇదేతరహా పన్ను తీసుకొస్తే.. దేశవ్యాప్తంగా సిమెంట్ ధరలు పెరిగే అవకాశం ఉంది.

సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

ఖనిజాలు, గనులపై రాష్ట్రాలు రాయల్టీ విధించే విషయంలో హక్కు రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈమేరకు 8:1తో విస్తృత ధర్మాసనం గతేడాది కీలక తీర్పు వెలువరించింది. ఖనిజాలు సమృద్ధిగా కలిగిన ఒడిశా, ఝార?ండ్, పశ్చిమ్‌బెంగాల్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ తీర్పు వల్ల ప్రయోజనం చేకూరనుంది. ఆ రాష్ట్రాలు తమ భూభాగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలపై అదనంగా మొత్తాన్ని వసూలుచేసే వీలుంది. గనులు, ఖనిజాల నియంత్రణ, అభివృద్ధిపై పార్లమెంటుకు గంపగుత్త అధికారాన్ని రాజ్యాంగం కట్టబెట్టలేదని గత విచారణలో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది.



# చైతన్యకు తగ్గ కథే అని అప్పుడర్థమైంది: ‘తండేల్’పై పరుచూరి రివ్యూ

: నాగచైతన్య, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రం ‘తండేల్’ ( బాక్సాఫీసు వద్ద మంచి విజయం అందుకున్న ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ ‘నెట్‌ఫ్లిక్స్’లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంపై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ () తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ‘పరుచూరి పాఠాలు’ పేరుతో సంబంధిత వీడియోను తన యూట్యూబ్‌లో ఛానల్‌లో విడుదల చేశారు. ఆ సంగతులు ఆయన మాటల్లోనే..

‘‘ఈ సినిమా చూస్తున్నప్పుడు ఏయన్నార్ ‘మూగ మనసులు’ గుర్తొచ్చింది. చిత్ర బృందం చెప్పినట్టే రొమాంటిక్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలు ‘తండేల్’లో ఉన్నాయి. తుపానుల సమయంలో.. మత్స్యకారులు సముద్రంలో జోన్లు గుర్తించడం కష్టం. దీంతో, వేరే దేశాల్లోకి ప్రవేశించాల్సి వస్తుంది. అలా వెళ్లిన వారి పరిస్థితేంటి అన్న అంశంతో అద్భుతమైన ప్రేమకథను సృష్టించారు. శ్రీకాకుళానికి చెందిన పలువురు మత్స్యకారులు పాకిస్థాన్ కోస్ట్ గార్డ్‌కు చిక్కిన ఘటన ఆధారంగా దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించారు. ప్రచార చిత్రాలు చూసినప్పుడు.. నాగచైతన్య బాడీ లాంగ్వేజ్‌లా లేదే అనుకున్నా. ఇది చైతన్యకు తగ్గ కథే అని సినిమా చూశాక అర్థమైంది. హీరో పాత్రకు డైరెక్టర్ కొంత మాస్‌ని కూడా జోడించారు. మాస్ హీరోల సినిమాలు భారీ కలెక్షన్స్ చేస్తుంటాయిగానీ నాగచైతన్య సినిమా రూ.100 కోట్లు వసూళ్లు చేయడం మామూలు విషయం కాదు’’

‘‘హీరోయిన్ ఒంటరిగా కూర్చొని బాధపడుతున్నట్టుగా చూపించి సినిమా ప్రారంభంలోనే ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించారు. సాయి పల్లవి ( అద్భుతమైన నటి. ఇందులో హీరోకు సమానమైన పాత్ర ఆమెకు దక్కింది. ఇది ప్రేమకథే అని ముందే మనకు తెలిసినా.. హీరోయిన్‌కు మరో వ్యక్తితో పెళ్లి అనే ఎపిసోడ్‌తో ఉత్కంఠ పెంచారు. పాకిస్థాన్‌లో చిక్కుకున్న హీరో తిరిగొస్తాడా? అనేది కూడా ఉత్కంఠే. హీరోయిన్ మనసుకు సంబంధించి చూపించిన సింబాలిక్ షాట్ బాగుంది. ‘ఊరి సమస్య తన సమస్య అనుకునేవాడే నాయకుడు’ వంటి సంభాషణలు అద్భుతం. ప్రీ క్లైమాక్స్ కూడా క్లైమాక్స్ స్థాయిలో ఉంది. 22 మందిలో ఒకరు లోపలే ఉండిపోతే.. ఆయన కోసం హీరో వెళ్లే విషయంలో దర్శకుడికి హ్యాట్సాఫ్. వారి ఐక్యమత్యం గురించి చూపించిన సన్నివేశాలు హత్తుకుంటాయి. ఎవరో ఒకరి ప్రాణం కాపాడడం కోసం ఈ 22 మంది చిక్కుకున్నారు’’ అని పేర్కొన్నారు.

క్లైమాక్స్‌లో ఒక్క వ్యక్తి కోసం హీరో విడుదల కాకుండా మళ్లీ గేట్ దూకి లోపలికి వచ్చాడంటే అది రియల్ హీరోయిజమన్నారు. ఇలాంటి సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలకు హత్తుకుంటాయన్నారు. అద్భుతమైన సినిమా తీసినందుకు నాగచైతన్యకు పరుచూరి హ్యాట్సాఫ్ చెప్పారు. చిత్రబృందాన్ని అభినందించారు.

# నా అరుపులకు సెట్లో వాళ్లు చాలాసార్లు భయపడ్డారు

హీరోగా.. ప్రతినాయకుడిగా.. సహాయ నటుడిగా విభిన్నమైన పాత్రలతో సినీప్రియుల్ని మెప్పించారు శివాజీ. గతేడాది ‘#90స్’ వెబ్‌సిరీస్‌తో ఈటీవీ విన్ వేదికగా అందర్నీ అలరించిన ఆయన.. ఇప్పుడు ‘కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ’లో మంగపతిగా కీలక పాత్ర పోషించారు శివాజీ. హీరో నాని ( సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రధారిగా రామ్ జగదీశ్ తెరకెక్కించిన చిత్రమిది. ఇది శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన నేపథ్యంలో ఆయన హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..




‘‘నేను ప్రజలకు అండగా నిలబడాలన్న లక్ష్యంతో 12ఏళ్ల క్రితం సినిమాలకు దూరమయ్యా. ఈ ప్రయాణంలో ఎన్నో సమస్యలపై ప్రజల తరఫున నా గొంతుక వినిపించా. పదవుల కోసమో.. రాజకీయ పార్టీల అండదండల కోసమో చేసిన ప్రయత్నం కాదిది. అయితే కొన్నేళ్లుగా నా భార్య, పిల్లలు మళ్లీ నటించొచ్చు కదాని అడగడంతో మళ్లీ సినిమాలపై దృష్టి సారించా. కాకపోతే నాకు మళ్లీ తెరపైకి రావాలని ఉన్నా.. నాకు అవకాశం ఇమ్మని ఎవరినీ అడగలేకపోయేవాణ్ని. అప్పుడే సొంత నిర్మాణంలో ఓ సినిమా చేయాలని ప్రయత్నాలు చేస్తూ.. ఈటీవీ బాపినీడును కలిశా. ఆయన సలహాతోనే ‘#90స్’ వెబ్‌సిరీస్ ఓకే చేశా. అది పెద్ద హిట్టవ్వడంతో అవకాశాలు మళ్లీ వరుస కట్టాయి. ఈ క్రమంలోనే దాదాపు 80కథలు విన్నా. వాటిలో ఎక్కువ తండ్రి పాత్రలే కావడంతో చాలా వరకు రిజెక్ట్ చేశా. కానీ, ‘కోర్ట్’లో మంగపతి పాత్ర గురించి విన్నాక.. దాన్ని చేశాక నా 25ఏళ్ల కల నెరవేరినట్లు అనిపించింది. నాని ద్వారా ఈ అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది’’.

హీరోగానే చేయాలని అనుకోలేదు..

‘‘ఎస్వీ రంగారావు, గుమ్మడి, జగ్గయ్య, రాజనాల తదితరులంతా ఎన్నో మరపురాని పాత్రలు చేశారు. నాకూ అలాంటి పాత్రలు చేయాలని కోరిక ఉండేది. అందుకే కెరీర్ ఆరంభం నుంచి కూడా నేను హీరోగానే చేయాలని ఎప్పుడూ అనుకోలేదు. ‘ఒట్టేసి చెబుతున్నా’, ‘మనసుంటే చాలు’, ‘జల్సా’ తదితర సినిమాల్లోని పాత్రలు అలా చేసినవే. అవన్నీ నాకు నటుడిగా మంచి పేరు తీసుకొచ్చాయి. ఇప్పుడీ రీఎంట్రీలోనూ నేను అదే ఆలోచనతో ఉన్నా. నా దారిలో వచ్చే కథల్లో నుంచి వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించాలనుకుంటున్నా. క్రూరమైన పాత్రలతో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరచాలన్న కోరిక బలంగా ఉంది. ప్రస్తుతం ‘కోర్ట్’లో (%జశీబతీ%) మంగపతి పాత్రకు వస్తున్న ఆదరణ ఆనందాన్నిస్తోంది. ఇది పూర్తిగా నాకోసమే పుట్టిన పాత్ర. ఆ పాత్రలోని సహజమైన ఎమోషన్ అందరికీ నచ్చుతోంది. ప్రతి కుటుంబంలోనూ అలాంటి ప్రొటెక్టివ్ నేచర్ ఉన్న వ్యక్తి ఒకరు కనిపిస్తుంటారు. ఈ పాత్ర చేసేటప్పుడు నా అరుపులకు సెట్లో ఉన్న వాళ్లంతా చాలాసార్లు భయపడ్డారు’’.

బాధేం లేదు..

‘‘ఇన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉన్నందుకు నాకేం బాధలేదు. ఎందుకంటే నేను నా ప్రజల కోసం నిలబడ్డా. నా ప్రాంతం కోసం.. భావితరాల కోసం పోరాటం చేశా. ఎప్పటికీ ఆ జనాలకు అండగానే ఉంటా. ప్రస్తుతం నేను నా సొంత నిర్మాణ సంస్థలో లయతో కలిసి ఓ సినిమా చేస్తున్నా. ఇప్పటికే 90శాతం చిత్రీకరణ పూర్తయింది. జూన్‌లో విడుదల చేసే అవకాశముంది. అలాగే ‘దండోరా’ అనే చిత్రం చేస్తున్నా. ఓ పెద్ద సినిమాకీ ఓకే చెప్పా. త్వరలో దాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ‘#90స్’కు సీక్వెల్ ఉంటుంది’’.

# శ్రద్ధా కపూర్‌తో పోలిక.. నాకొక ప్రశంస: యువ నటి



%ముంబయి: ‘లాపతా లేడీస్’తో ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు యువ నటి నితాన్షీ గోయల్ ఇందులో ఆమె ఫూల్ కుమారీ పాత్ర పోషించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నితాన్షీ కొంతమంది నెటిజన్లు తనని శ్రద్ధాకపూర్ తో పోల్చి చూస్తున్నారని అన్నారు. అందుకు తాను ఏమాత్రం బాధ పడటం లేదన్నారు. నిజం చెప్పాలంటే అదొక ప్రశంస అని తెలిపారు.

“లాపతా లేడీస్’ నా జీవితాన్ని ఎంతో మార్చేసింది. ఆ సినిమా విడుదలయ్యాక నేను ఎక్కడికి వెళ్లినా అందరూ నన్ను ఫూల్ అనే పిలుస్తున్నారు. అందుకు నాకెంతో సంతోషంగా అనిపిస్తుంది. సోషల్‌మీడియాలోనూ నన్ను ఫాలో అయ్యేవారి సంఖ్య పెరిగింది. ఇటీవల నేను షేర్ చేసిన ఫొటోలు కొన్నింటికి పలువురు నెటిజన్ల నుంచి విభిన్నమైన రియాక్షన్స్ వచ్చాయి. ముఖ్యంగా కొన్ని ఫొటోల్లో నేను శ్రద్ధాకపూర్‌లా ఉన్నానని పలువురు అన్నారు. అది నన్ను ఏమాత్రం బాధ పెట్టలేదు. అలాంటి కామెంట్స్ చూసి నేనెంతో మురిసిపోయాను. అది నాకొక ప్రశంస. ఆమెకు నేనొక వీరాభిమానిని. ఆమె మాదిరిగా నేను కూడా కెరీర్‌లో రాణించాలి. ఆమె డ్యాన్స్ నాకెంతో నచ్చుతుంది. ఆమె డ్యాన్స్ చేసిన ‘ఏబీసీడీ 2’లో సన్ సాథియా పాట మా ఇంట్లో ఎప్పుడూ ప్లే అవుతూనే ఉంటుంది. ఆమె వేసిన స్టెప్పులను నేను కూడా నేర్చుకుంటున్నా” అని తెలిపారు.

యూకే టాప్ 50 ఏషియన్ సెలబ్రిటీల జాబితాలో చోటు దక్కించుకోవడంపై స్పందిస్తూ.. “అమితాబ్ బచ్చన్, ప్రియాంకా చోప్రా వంటి ఎంతోమంది అగ్ర తారలతోపాటు ఆ జాబితాలో చోటు దక్కించుకోవడం నిజంగా అదృష్టం. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఇది గర్వంగా ఉంది. నాలో స్ఫూర్తి నింపింది. కెరీర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసింది” అని అన్నారు. 17 ఏళ్లకే ఇండస్ట్రీలోకి వచ్చినందుకు ఏమీ ఇబ్బంది పడటం లేదన్నారు. సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలను ఇప్పటినుంచే తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. భవిష్యత్తులో మరెన్నో విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉందని చెప్పారు.



# స్క్రీన్‌ప్లే అద్భుతంగా ఉంది..: నానిని మెచ్చుకున్న రాఘవేంద్రరావు

హైదరాబాద్: హర్ష్ రోషన్, శ్రీదేవి, ప్రియదర్శి, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం ‘కోర్ట్’ ( చిన్న చిత్రంగా విడుదలై ప్రముఖుల ప్రశంసలు అందుకుంటోందీ మూవీ. సినిమా బాగుందంటూ సినీ ప్రముఖులు, ప్రేక్షకులు చెబుతున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా ఈ సినిమాను ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు వీక్షించారు. సినిమా చక్కగా ఉందని ఆయన పేర్కొన్నారు. స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉందని తెలిపారు. ఈ మేరకు టీమ్‌ను మెచ్చుకుంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

‘‘నిన్న కోర్ట్ సినిమా చూశాను. అద్భుతమైన స్క్రీన్ ప్లేతో చూడచక్కగా ఈ చిత్రాన్ని రూపొందించారు. దర్శకుడు రామ్ జగదీశ్ సరైన కథతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఇలాంటి చిత్రాన్ని నిర్మించి ప్రేక్షకులకు అందించిన నాని, ప్రశాంతిని మెచ్చుకుని తీరాలి. సినిమాలోని ప్రతిఒక్కరూ చక్కగా నటించారు. ముఖ్యంగా శివాజీ నటన ఉత్తమంగా ఉంది” అని అన్నారు. ఇదే చిత్రంపై రవితేజ కూడా ప్రశంసల వర్షం కురిపించారు. “ఈ కోర్ట్ రూమ్ డ్రామాను చక్కగా తీర్చిదిద్దారు. అన్ని విషయాల్లో టీమ్ పనితీరు బాగుంది. రామ్ జగదీశ్ ఈ కథను రాసిన విధానం.. స్క్రీన్ మీదకు తీసుకువచ్చిన తీరు బాగుంది. నటీనటులందరూ మంచిగా నటించారు. ఇలాంటి కథకు నిర్మాతగా వ్యవహరించిన నానికి నా అభినందనలు” అని తెలిపారు.

2013 నేపథ్యంలో సాగే కథ ఇది. ఇంటర్ ఫెయిల్ అయిన ఓ కుర్రాడు (చందు).. పెద్దింటి అమ్మాయి జాబిలి (శ్రీదేవి) ప్రేమ, తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమైంది. జాబిలి బంధువు మంగపతి పాత్రలో శివాజీ నటన అంతటా ప్రశంసలు దక్కించుకుంటోంది. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. సినిమాపై ఉన్న నమ్మకంతో గురువారం కొన్ని థియేటర్లలో ప్రీమియర్స్ ప్రదర్శించిన విషయం తెలిసిందే. ప్రీమియర్స్, తొలిరోజు వచ్చిన కలెక్షన్స్‌ను టీమ్ తాజాగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.8.10 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని వెల్లడించింది. తమ చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పింది.

## నయన కలలు నిజమవుతాయా?

ఒక చిన్న ఇల్లు.. ప్రేమించే భర్త.. అమ్మా అంటూ ఆప్యాయంగా పిలిచే పిల్లలు.. ప్రతి స్త్రీ తన జీవితంలో కోరుకునేది ఇదే కదా! ఇలాంటి ఓ సాధారణ జీవితం తనకీ కావాలని ఆరాటపడుతుంది నయనతార మరి ఆమె కలలు నిజమవుతాయా? లేక సుదూర కలలుగానే మిగిలిపోతాయా? అనేది తెలుసుకోవాలంటే ‘టెస్ట్’ చూడాల్సిందే.



విలక్షణ నటుడు ఆర్.మాధవన్, నయనతార, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. శశికాంత్ దర్శకుడు. ఈ సినిమా వచ్చే నెల 4న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రంలో నయన.. కుముధ అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలుపుతూ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో ఓ ఉపాధ్యాయురాలిగా.. మరోవైపు అమ్మా అనే పిలుపు కోసం ఆరాటపడుతున్న తల్లిగా కనిపిస్తుంది నయన. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “కుముధ బలం.. తన ఇల్లు, కుటుంబం, ప్రేమ. కానీ జీవితం ఆమెకు ఊహించని పరీక్ష పెడుతుంది. దాని కోసం ఆమె పోరాడే విధానం మిమ్మల్ని భావోద్వేగానికి గురిచేస్తుంది. నిజంగా ఇలాంటి పాత్రలో నటించడం సంతోషంగా ఉంద”ని చెప్పుకొచ్చింది.

# మీ పిల్లలు వింటున్నారా?

వినికిడి లోపం పెద్ద సమస్య. దీనికి చిన్నా పెద్దా తేడా ఏమీ లేదు. మనదేశంలో ఏటా సుమారు లక్ష మంది పిల్లలు తీవ్ర వినికిడి లోపంతో పుడుతున్నారని అంచనా. ఇది పిల్లల శారీరక, మానసిక వికాసం మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. సమస్యను వీలైనంత త్వరగా గుర్తించి, సరైన చికిత్స చేయిస్తే మామూలు జీవితం గడిపేలా చేయొచ్చు. కాబట్టి వినికిడి లోపాన్ని ముందే పసిగట్టి, జాగ్రత్త పడటం అత్యవసరం.

మనం వినటంతోనే చిన్నప్పటి నుంచీ మాటలు నేర్చుకుంటాం. భాషా నైపుణ్యాలు సాధిస్తాం. నలుగురితో కలిసి మెలసి



గడపటం, జీవితంలో పైకి ఎదగటం వంటివన్నీ దీంతో ముడిపడినవే. వినికిడి ఏమాత్రం లోపించినా పిల్లల ఎదుగుదల కుంటుపడుతుంది. సాధారణంగా నెల, రెండు నెలల పిల్లలు గట్టి శబ్దానికి ఉలిక్కి పడతారు. మెడ నిలపటం వచ్చాక చప్పుడు వచ్చే వైపు తల తిప్పుతారు. ఆరేడు నెలలకు అత్తాత్తా అంటూ ముద్దు మాటలు మాట్లాడతారు. తొలి పుట్టినరోజు నాటికి అమ్మ, తాతా వంటి అర్థవంత పదాలు పలుకుతారు. రెండేళ్లు నిండేసరికి చిన్న చిన్న పద బంధాలు అబ్బుతాయి. మూడేళ్లకు మామూలు వాక్యాలు మాట్లాడతారు. నాలుగేళ్లు వచ్చేసరికి భాషను బాగా అర్థం చేసుకుంటారు. ఇలా క్రమంగా మాట్లాడే భాష అభివృద్ధి చెందుతూ వస్తుంది. వినికిడి సరిగా లేకపోతే ఇవన్నీ దెబ్బతింటాయి. మాటలు రావటం ఆలస్యమవుతుంది. కొందరికి రెండు, రెండున్నరేళ్లు దాటినా మాటలు రాకపోవచ్చు. ఇంట్లో పెద్దవాళ్లు దీన్ని సహజమేననీ పొరపడొచ్చు. ఇది సరికాదు. వినికిడి లోపిస్తే మాటలు ఆలస్యం కావటమే కాదు.. ప్రవర్తన సమస్యలూ తలెత్తొచ్చు. చెప్పేది సరిగా అర్థం కాక అటూఇటూ పరుగెత్తొచ్చు. టీవీ, మొబైల్ ఫోన్ సౌండ్ పెద్దగా పెడుతుండొచ్చు. రాయటం, చదవటంలో ఇబ్బంది పడతారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. తరగతిలో వెనకపడతారు. ఉపాధ్యాయులు, తోటి పిల్లలతో అంతగా మాట్లాడరు. ఒకటి చెబితే మరోటి అర్థం చేసుకుంటారు. మిగతా పిల్లలతో సంబంధాలు దెబ్బతినటం వల్ల భావోద్వేగాలకూ లోనవుతారు. చిరాకు, కోపం, ఆందోళన తలెత్తుతాయి. వీలైనంత త్వరగా గుర్తించి చికిత్స చేస్తే రాణించటానికి అవకాశముంటుంది.

### పుట్టినప్పుడే స్క్రీనింగ్

అభివృద్ధి చెందిన దేశాల్లో పుట్టిన వెంటనే శిశువులందరికీ వినికిడి పరీక్షిస్తారు. మనదేశంలో ఇది తప్పనిసరి కాకపోవటం వల్ల కొన్ని ఆసుపత్రుల్లోనే చేస్తున్నారు. నిజానికి పుట్టిన తర్వాత వీలైనంత త్వరగా వినికిడి పరీక్ష చేస్తే లోపాన్ని ముందే గుర్తించొచ్చు. ఇందుకు ఏఏబీఆర్ (ఆటోమేటిక్ ఆడిటరీ బ్రెయిన్ స్టెమ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ), ఓఈఈ (ఆటో ఎకోస్టిక్ ఎమిషన్) స్క్రీనింగ్ పరీక్షలు ఉపయోగపడతాయి. వీటి ఫలితాలు నార్మల్‌గా ఉంటే వినికిడి బాగుందని చెప్పుకోవచ్చు. ఏదైనా తేడాగా అనిపిస్తే వారం, పది రోజుల తర్వాత మరోసారి పరీక్షించాల్సి ఉంటుంది. ఏబీఆర్ (ఆడిటరీ బ్రెయిన్‌స్టెమ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ) పరీక్షతో వినికిడి లోపాన్ని నిర్ధరిస్తారు.

### ఎందుకీ లోపం?

పిల్లల్లో వినికిడి లోపానికి రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి. కొందరికి వంశపారం పర్యంగా రావొచ్చు. తల్లిదండ్రులకు లోపముంటే పిల్లలకు వచ్చే ప్రమాదముంది. గర్భధారణ సమయంలో తల్లికి రుబెల్లా, సైటోమెగాలే వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. తల్లి వేసుకునే మందులు వికటించటం కారణం కావొచ్చు. కాన్పు సమయంలో ఎదురు కాళ్లతో పుట్టటమూ ఇబ్బందే. దీంతో కొందరు శ్వాస సరిగా తీసుకోలేక, మెదడుకు తగినంత ఆక్సిజన్ అందదు. ఇలాంటి పరిస్థితుల్లో ముందు దెబ్బతినేది కాక్లియానే. దీంతో వినికిడి లోపించొచ్చు. ఇక పుట్టిన వెంటనే మెనింజైటిస్, మీజిల్స్, గవద బిళ్లల వంటి ఇన్‌ఫెక్షన్లు కూడా హాని చేయొచ్చు. పొరపాటున జారి, కిందపడి తలకు దెబ్బలు తగలటమూ కారణం కావొచ్చు. వీటితోనూ క్లాకియాలోని సూక్ష్మ కేశాలు దెబ్బతినే అవకాశముంది. కొందరికి శ్రవణనాడిలోనే సమస్య తలెత్తొచ్చు. కొన్నిసార్లు ఎలాంటి కారణం లేకుండానూ లోపం తలెత్తొచ్చు.

### సమస్య రకరకాలు

బయటి, మధ్య చెవి కారణాలతో తలెత్తే వినికిడి లోపాన్ని కండక్టివ్ రకంగా భావిస్తారు. గులిమి పేరుకొని మార్గం పూర్తిగా మూసుకోవటం, కర్ణభేరికి రంధ్రం పడటం, చీము రావటం వంటివి దీనికి కారణమవుతుంటాయి. లోపలి చెవిలో కాక్లియా, శ్రవణనాడి వద్ద సమస్య ఉంటే సెన్సొరీ న్యూరల్ వినికిడి లోపం అంటారు. కొన్నిసార్లు మధ్య, లోపలి చెవి రెండింటిలోనూ సమస్య ఉండొచ్చు. దీన్ని మిశ్రమ వినికిడి లోపంగా భావిస్తారు.

### తీవ్రత ఎంత?

శబ్దాల స్థాయిని డెసిబుల్స్‌లో లెక్కిస్తారు. చేతి గడియారంలో సెకండ్ల ముల్లు 35-40 డెసిబుల్స్ చప్పుడు చేస్తుంది. గుసగుసలు 45-50, మీటరు దూరం నుంచి మామూలుగా మాట్లాడే వ్యక్తి మాటలు సగటున 65, గట్టి శబ్దాలు 80-90, విమానం రన్‌వే నుంచి గాల్లోకి ఎగురుతున్నప్పుడు 120 డెసిబుల్స్‌లో ఉంటాయి. పిల్లలకు ఏ స్థాయి శబ్దాలు వినిపిస్తున్నాయనే దాన్ని బట్టి లోపాన్ని నిర్ణయిస్తారు. నార్మల్- 0-15 డెసిబుల్స్, స్వల్ప లోపం- 16-25 డెసిబుల్స్. ఒక మాదిరి లోపం- 26-40 డెసిబుల్స్. మధ్యస్థ లోపం- 41-55 డెసిబుల్స్. మధ్యస్థ నుంచి కాస్త తీవ్రం- 56-70తీవ్ర లోపం- 71-90 డెసిబుల్స్. అతి తీవ్ర లోపం- 91 కన్నా ఎక్కువ డెసిబుల్స్.

### ఎలా వినిపిస్తుంది?

చెవిని బయటి, మధ్య, లోపలి భాగాలుగా విభజించుకోవచ్చు. బయటి భాగంలోని చెవి దొప్ప శబ్దాలను సంగ్రహించి, వాటిని మార్గం ద్వారా లోపలికి పంపిస్తుంది. ఈ శబ్దాలు ముందుగా మధ్య చెవిలోని కర్ణభేరిని, తర్వాత దానికి అనుసంధానంగా ఉండే మూడు చిన్న ఎముకలను కంపింపజేస్తాయి. దీంతో శబ్ద తరంగాలు యాంత్రిక తరంగాలుగా మారతాయి. ఇవి చివరి గొలుసు ఎముక ద్వారా లోపలి చెవిలోని కాక్లియాను చేరతాయి. నత్తలాగా ఉండే ఇది చాలా సున్నితమైంది. దీనిలోపల ద్రవం, ఆ ద్రవంలో కేశాల వంటి రోమకణాలు తేలియాడుతూ ఉంటాయి. లోపలికి వచ్చే యాంత్రిక తరంగాలకు కాక్లియా ద్రవంలో అలలు రేగి, రోమకణాలు ఊగుతాయి. అప్పుడు యాంత్రిక తరంగాలు విద్యుత్ ప్రచోదనాలుగా మారి, శ్రవణ నాడి ద్వారా మెదడుకు చేరుకుంటాయి. దీంతో శబ్దం వినిపిస్తుంది. చెవిలో ఏ భాగంలో సమస్య తలెత్తినా లోపానికి దారితీస్తుంది.

### చికిత్స- రెండు రకాలు

కండక్టివ్, మిశ్రమ వినికిడి లోపాలు మందులు, శస్త్రచికిత్సలతో నయమవుతాయి. సెన్సొరీ న్యూరల్ వినికిడి లోపానికి వినికిడి సాధనాలు, కాక్లియర్ ఇంప్లాంట్ మాత్రమే పరిష్కార మార్గాలు. వినికిడి సాధనాలు: ఇవి శబ్దాల తీవ్రతను పెంచి మాటలు వినిపించేలా చేస్తాయి. వీటిల్లో మైక్రోఫోన్, యాంప్లిఫయర్, రిసీవర్ అని మూడు భాగాలుంటాయి. బయటి నుంచి వచ్చే శబ్దాన్ని మైక్రోఫోన్ గ్రహించి, యాంప్లిఫయర్‌కు చేరవేస్తుంది. యాంప్లిఫయర్ శబ్దం స్థాయిని పెంచి రిసీవర్‌కు పంపిస్తుంది. రిసీవర్ దాన్ని కర్ణభేరికి అందిస్తుంది. వినికిడి లోపం తీవ్రతను బట్టి శబ్దం స్థాయి ఎంత మేరకు పెరగాలో సాధనంలో సెట్ చేస్తారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డిజిటల్ వినికిడి సాధనాలు వాటంతటవే సర్దుకుంటాయి. చిన్న శబ్దాలను పెంచుతాయి, పెద్ద శబ్దాలనైతే తగ్గిస్తాయి. కొన్ని సాధనాలు చుట్టుపక్కల రణగొణధ్వనులనూ నిలువరించి, స్పష్టంగా వినిపించేలా చేస్తాయి కూడా. ఇప్పుడు కృత్రిమ మేధతో కూడిన సాధనాలూ వస్తున్నాయి. ఇవి ఆయా పరిస్థితులను గుర్తించి, తమకు తావే మార్పులు చేసుకుంటాయి.

కాక్లియర్ ఇంప్లాంట్: వినికిడి లోపం 80 డీబీ కన్నా ఎక్కువ గలవారికి సాధనాలు ఉపయోగపడవు. శబ్దాన్ని ఎంత పెద్దగా చేసినా వినిపించదు. ఇలాంటివారికి కృత్రిమ కాక్లియర్ పరికరం మేలు చేస్తుంది. దీన్ని శస్త్రచికిత్స చేసి లోపలి చెవిలో అమర్చుతారు. ఇది సహజ కాక్లియా మాదిరిగా పనిచేస్తుంది. ఇందులో రెండు భాగాలుంటాయి. బయట ఉండేది ప్రాసెసర్. లోపల అమర్చేది ఇంప్లాంట్. బయటి నుంచి వచ్చే శబ్దాలను ప్రాసెసర్ గ్రహించి, రేడియో ఫ్రీక్వెన్సీ సంకేతాలుగా మార్చి ఇంప్లాంట్‌కు అందిస్తుంది. ఇది సంకేతాలను విద్యుత్ ప్రచోదనాలుగా మార్చి, నాడీ పోచలకు అందిస్తుంది. అవి మెదడుకు చేరి, మాటలు, శబ్దాలు స్పష్టంగా వినిపిస్తాయి.

పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చాకే అసలు చికిత్స మొదలవుతుంది. భాషా నైపుణ్యాలు అలవడేంతవరకూ ఆడిటరీ వర్బల్ చికిత్స అవసరం. అలాగే క్రమం తప్పకుండా ప్రాసెసర్‌ను ప్రోగ్రామింగ్ చేయాల్సి ఉంటుంది. కృత్రిమ కాక్లియాను అమర్చిన వయసును బట్టి ఫలితాలు ఆధారపడి ఉంటాయి. పిల్లల్లో ఏడాది లోపు అమర్చితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. వయసు పెరుగుతున్నకొద్దీ భాషా నైపుణ్యాలు అబ్బటం కొరవడతాయి. కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స ఖరీదైనది. దీన్ని భరించగలిగేవారైతే పిల్లల రెండు చెవులకూ అమర్చటం మంచిది.

# చిగుళ్ల నొప్పి తగ్గదేం?

: నాకు 55 ఏళ్లు. మధుమేహం ఉంది. పంటి చిగుళ్ల నొప్పికి ఇటీవల డెంటిస్ట్‌కు చూపించుకుంటే రూట్ కెనాల్ చికిత్స చేశారు. కానీ చిగుళ్ల నొప్పి తగ్గలేదు. రక్తం కూడా వస్తోంది. దీనికి పరిష్కారమేంటి?

చిగుళ్ల నొప్పికి, రక్తం రావటానికి ప్రధాన కారణం ఇన్‌ఫెక్షన్. పంటి నుంచి



చిగురుకు ఇన్‌ఫెక్షన్ వ్యాపిస్తే ఒక్క రూట్ కెనాల్ చికిత్స సరిపోదు. పిప్పి పన్ను, పంటి ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలకు దంతమూలం నుంచి శుభ్రం చేస్తారు (రూట్ కెనాల్). అదే చిగుళ్ల ఇన్‌ఫెక్షన్‌ను తొలగించటానికైతే పళ్లను లోతుగా శుభ్రం చేయాల్సి ఉంటుంది (స్కేలింగ్). కొన్నిసార్లు లేజర్ చికిత్స కూడా అవసరమవుతుంది. ఇన్‌ఫెక్షన్ తొలగిపోతే చిగుళ్ల నొప్పి తగ్గుతుంది. ఒకవేళ చిగుళ్ల జబ్బు రెండో దశ గానీ మూడో దశ గానీ దాటితే శుభ్రం చేసినా తగ్గకపోవచ్చు. ఇలాంటి సమయంలో పంటిని తొలగించటం లేదా చిగుళ్ల శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఎక్స్‌రే తీసి చూస్తారు. పన్ను కదులుతోందా? ఎముక క్షీణించిందా? అనే దాన్ని బట్టి చికిత్సను నిర్ణయిస్తారు. పన్ను కదులుతుంటే దాన్ని తొలగిస్తారు. ఎముక క్షీణించి, ఇన్‌ఫెక్షన్ లోపలికి పాకితే చిగురును తెరచి, లోపలి భాగాన్ని పూర్తిగా శుభ్రం చేసి.. తిరిగి కుట్టేస్తారు. రక్తంలో గ్లూకోజు ఎక్కువగా ఉంటే ఇన్‌ఫెక్షన్ త్వరగా తగ్గదు. వేగంగా వ్యాపిస్తుంది కూడా. కాబట్టి మధుమేహాన్ని కచ్చితంగా నియంత్రణలో ఉంచుకోవాలి.

# పార్శ్వనొప్పి పని పట్టండి

పార్శ్వనొప్పి (మైగ్రేయిన్) అన్నిసార్లూ అనివార్యం కాకపోవచ్చు. కొన్నిసార్లు అది వస్తున్న సంగతి ముందే తెలియొచ్చు. ఒకవేళ వచ్చినా తీవ్రం కాకుండా చూసుకోవచ్చు. దీనికి సిద్ధంగా ఉండటం, శరీరంలో ఏయే మార్పులు జరుగుతున్నాయో గమనించుకోవటం అన్నింటికన్నా ముఖ్యం.

### హెచ్చరికలను గమనించండి

కొందరికి పార్శ్వనొప్పి వచ్చే ముందు మలబద్ధకం లేదా నీళ్ల విరేచనాలు, మూడ్ మారటం, మెడ బిగుసుకోవటం, కొన్ని పదార్థాలు, పానీయాలు ఎక్కువగా



తీసుకోవటం వంటి హెచ్చరిక లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇవి కొద్ది గంటల నుంచి రెండు రోజుల ముందు వరకూ ఎప్పుడైనా తలెత్తొచ్చు. మరికొందరికి కళ్ల చుట్టూ కాంతి వలయాలు (ఆరా) కనిపించొచ్చు. ఈ సమయంలో ఆకారాలు, మిరుమిట్లు గొలిపే కాంతులు, ప్రకాశవంతమైన మచ్చల వంటివి గోచరించొచ్చు. చూపు తగ్గొచ్చు. చెవిలో శబ్దాలు లేదా సంగీతం వినిపించొచ్చు. కాళ్లు, చేతుల మీద సూదులతో పొడుస్తున్నట్టు అనిపించొచ్చు.

### ఏం చేయాలి?

వెంటనే డాక్టర్లు సూచించిన మందులు వేసుకోవాలి.

వీలుంటే విశ్రాంతి తీసుకోవాలి. ప్రశాంతమైన, చీకటి గదిలో పడుకోవాలి.

కొందరికి కాఫీ, టీ తాగితే ఉపశమనం కలగొచ్చు. అయితే మరీ ఎక్కువగా తాగొద్దు.

చిన్న ప్లాస్టిక్ బ్యాగులో ఐస్ ముక్కలు వేసి తల లేదా మెడ మీద పెట్టుకోవచ్చు. కొందరికి వేడి కాపు హాయిగా ఉండొచ్చు.

తగినంత నీరు తాగాలి.


### ఏం చేయొద్దు?

మరీ అతిగా మందులు వాడొద్దు. నెలకు 10 రోజుల కన్నా ఎక్కువగా నొప్పి మందులు వేసుకుంటున్నట్టయితే అతిగా వాడుతున్నట్టే. ఇది తలనొప్పి మళ్లీ మళ్లీ వచ్చేలా చేయొచ్చు.

భోజనం మానెయ్యొద్దు. అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనాలు వేళకు తినాలి. భోజనానికీ భోజనానికీ మధ్య మరీ ఎక్కువసేపు ఖాళీ ఇవ్వద్దు.

# వంగొద్దు.. కుంగొద్దు..

కంప్యూటర్, ల్యాప్‌టాప్ ముందు కూర్చున్నప్పుడు తెలియకుండానే వెన్నెముక ముందుకు వంగిపోతుంటుంది. దీంతో ఎముకలు, కండరాలు, కీళ్ల మీద ఒత్తిడి పెరుగుతుంది. ఎప్పుడో అప్పుడంటే ఏమో గానీ తరచూ ముందుకు వంగుతుంటే లోపలి అవయవాల మీదా ప్రభావం పడుతుంది. ఊపిరితిత్తులు, పేగులు సరిగా పనిచేయవు. చివరికి శ్వాస తగినంత తీసుకోకపోవటం, అజీర్ణం వంటి సమస్యలకు దారితీస్తుంది.




మరి భంగిమ దెబ్బతినకుండా చూసుకోవటమెలా? దీనికి ఒక మంచి మార్గం నిటారుగా నిల్చోవటం. దీంతో ఆకర్షణీయంగా, ఆత్మ విశ్వాసంతో ఉన్నట్టూ కనిపిస్తారు. తలను తిన్నగా పెట్టి, చుబుకాన్ని వెనక్కి లాక్కోవాలి. చెవులు భుజాల మీద మధ్యలో ఉండాలి. భుజాలను వెనక్కి వంచి, మోకాళ్లను తిన్నగా ఉంచాలి. కడుపును లోపలికి తీసుకోవాలి.

కుర్చీలో కూర్చున్నప్పుడు వీపు పూర్తిగా వెనకాల ఆనేలా చూసుకోవాలి. సహజ వంపు దెబ్బతినకుండా వీపు వద్ద తువ్వాలును పెట్టుకోవాలి. పాదాలను నేలకు తాకించి, మోకాళ్లను 90 డిగ్రీల కోణంలో వంచి, ఒకే ఎత్తులో లేదా తుంటి కన్నా కాస్త ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి.

అదేపనిగా స్మార్ట్‌ఫోన్‌ను చూస్తుంటే వెన్నెముక మీద ఒత్తిడి పడుతుంది. దీన్ని తగ్గించుకోవటానికి ఫోన్‌ను ఎదురుగా, కాస్త ఎత్తి పట్టుకోవాలి. తలను కాకుండా కళ్లను కదల్చాలి.

# గుండె బైపాస్‌కు 3డీ రక్తనాళాలు

3డీ ముద్రణ పద్ధతితో కృత్రిమ రక్తనాళాలను సృష్టించటంలో ఎడిన్‌బరో యూనివర్సిటీ పరిశోధకులు గొప్ప విజయం సాధించారు. జిగురు ద్రవం గొట్టాల మాదిరిగా కనిపించే ఇవి మనుషుల సిరలను పోలి ఉండటం విశేషం. గుండె బైపాస్ శస్త్రచికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగలవని ఆశిస్తున్నారు. ఖర్చు తగ్గుతుందని, ఎక్కువమందికి శస్త్రచికిత్సలు చేయటానికి తోడ్పడగలవని భావిస్తున్నారు. ఆయా వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా ఈ కృత్రిమ రక్తనాళాలను తయారుచేసే వీలుండటం గమనార్హం. ఇవి 1 నుంచి 40 మి.మీ. మందం కలిగుంటాయి. మృదువుగా, ఎటైనా



వంగేలా ఉండటం వల్ల శరీరంలో తేలికగా ఇమిడిపోతాయని పరిశోధకులు చెబుతున్నారు. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడినవారికి బైపాస్ సర్జరీ చేస్తుంటారు. అయితే ఈ ప్రక్రియలో మచ్చ ఏర్పడటం, నొప్పి, ఇన్‌ఫెక్షన్ ముప్పు వంటి ఇబ్బందులు పొంచి ఉంటాయి. చిన్న కృత్రిమ నాళాలు ప్రత్యామ్నాయ మార్గంగా కనిపించినా అవి శరీరంలో ఇమిడిపోవటం పెద్ద సమస్య. కొన్నిసార్లు విఫలం కావొచ్చు. ఇలాంటి సమస్యలకు కొత్త 3డీ ముద్రిత రక్తనాళాలు మంచి పరిష్కారంగా కనిపిస్తున్నాయి. వాడుకోవటానికి సిద్ధంగా ఉండటం వల్ల వేరే చోటు నుంచి రక్తనాళాన్ని తేవటానికి సర్జరీ చేయటం తప్పుతుంది. శరీరంలో తేలికగా ఇమిడి పోవటం వల్ల దీర్ఘకాలం పనిచేసే అవకాశముంటుంది.

# ఒక్క రక్తపరీక్షతో 60 జబ్బుల జాడ

ఒక్క రక్తపరీక్షతోనే పలు జబ్బుల ముప్పును గుర్తించగలిగితే? అలాంటి పద్ధతినే కనుగొన్నారు క్వీన్‌మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్ పరిశోధకులు. దాదాపు 60కి పైగా జబ్బుల ముప్పును అంచనా వేయగల ప్రొటీన్ సంకేతాలను కనుగొన్నారు. సాధారణంగా డాక్టర్లు ఇప్పటికే తెలిసిన జబ్బులకు సంబంధించిన ప్రొటీన్లను రక్తంలో పరిశీలిస్తుంటారు.



ఉదాహరణకు- గుండెపోటును గుర్తించటానికి ట్రొపోనిన్ ఉపయోగపడుతుంది. అయితే ఆయా ప్రొటీన్ల సంకేతాలతో రకరకాల తెలియని జబ్బులను, అదీ లక్షణాలు ఆరంభం కావటానికి ముందే అంచనా వేయొచ్చని తాజా పరిశోధన సూచిస్తోంది. వ్యక్తులకు అనుగుణంగా నివారణ చర్యలు తీసుకోవటానికి, ముందుగానే చికిత్సలు ఆరంభించటానికిది ఉపయోగపడగలదని భావిస్తున్నారు. ఈ అధ్యయనంలో అధునాతన పద్ధతుల సాయంతో రక్తంలోని ప్లాస్మా ద్రవంలో ఉండే సుమారు 20 వరకూ అత్యంత ముఖ్యమైన ప్రొటీన్లను శాస్త్రవేత్తలు కచ్చితంగా వర్గీకరించగలిగారు. వీటితో మల్టిపుల్ మైలోమా, నాన్-హాడ్కిన్ లింఫోమా, మోటార్ న్యూరాన్ డిసీజ్, గుండె కండరం వాపు వంటి 67 రకాల జబ్బులను అంచనా వేయొచ్చు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy